# మనం
## ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

బుధవారం | 29 | మార్చి | 2023 | పేజీలు : 12






## సీతారాముల కళ్యాణం చూద్దాం రారండి

– కళ్యాణానికి అన్ని ఏర్పాట్లు పూర్తి

– వేడుకలకు హాజరు కానున్న ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులు



వివరాలు 2లో..

## మెడికల్ కాలేజీ పనులు పూర్తి కావాలి

– రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు

మే 15 కల్లా పనులు పూర్తి

ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలి : మంత్రి పువ్వాడ

**ఖమ్మం, మార్చి 28 (మనం బ్యూరో) :** ప్రతి జిల్లాలో వైద్య కళాశాల ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ప్రస్తుత సంవత్సరంలో చేపట్టిన 9 నూతన వైద్య కళాశాల పనుల పై జిల్లా కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ వహించి సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. రాష్ట్రంలో నూతనంగా నిర్మిస్తున్న 9 వైద్య కళాశాల పనుల పురోగతి పై ఆయా జిల్లాల కలెక్టర్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సంబంధించిన ఇంజనీరింగ్ ఏజెన్సీలో ప్రతినిధులు ప్రజా ప్రతినిధులతో మంత్రి, ఉన్నతాధికారులతో కలిసి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ( దేశంలో ప్రతి లక్ష జనాభా కు అందుబాటులో ఉన్న ఎంబీబీఎస్ సీట్ల సంఖ్య లో తెలంగాణ అగ్రగామిగా ఉందని మంత్రి తెలిపారు. ప్రస్తుత సంవత్సరం ఖమ్మం, కరీంనగర్, కామారెడ్డి, జనగామ, వికారాబాద్ , జయశంకర్ భూపాలపల్లి, రాజన్న సిరిసిల్ల, కొమురం భీమ్ ఆసిఫాబాద్ , నిర్మల్ జిల్లాలో నూతన వైద్య కళాశాల పనుల జరుగుతున్నాయని, వీటిపై జిల్లా కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వైద్య కళాశాలలో అవసరమైన





సామాగ్రి అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, టీచింగ్ స్టాఫ్ అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, మిగిలిన స్టాఫ్ నియామక ప్రక్రియ నెలన్నర కాలంలో పూర్తి చేస్తామని అన్నారు. వైద్య కళాశాలల నిర్మాణానికి ఏప్రిల్ మాసం చాలా కీలకమని, ప్రతిరోజు యుద్ధ ప్రాతిపదికన పనులు జరుగుతూ, మంచి పురోగతి నమోదు కావాలని ఆయన సూచించారు. జూలై నుంచి మొదటి విడత అడ్మిషన్స్ ప్రారంభం అయ్యే నేపథ్యంలో, వైద్య కళాశాలలను సన్నద్ధం చేసి ఎన్ఎంసి నుంచి అనుమతి సాధించాలని 2లో...

## ఎంఎస్పీ చట్టాన్ని ఎప్పుడు తీసుకొస్తారు?

– అసలు చట్టం తెచ్చే ఉద్దేశం ఉందా? లేదా?

– ఆందోళన సందర్భంగా రైతులపై పెట్టిన కేసులను ఎందుకు ఉప సంహరించుకోలేదు?

– ఎంఎస్పి పై కేంద్రమంత్రి ఇచ్చిన సమాధానంపై ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్రఅసంతృప్తి,మండిపాటు

వివరాలు 12లో..




## పిచ్చి కుక్క స్వైర విహారం

– ఆరేళ్ల చిన్నారిపై దాడి

## కాంగ్రెస్ సంకల్ప సత్యాగ్రహ దీక్ష

– సంఘీభావం తెలిపిన టిడిపి, సిపిఐ, సిపియం నాయకులు

వివరాలు 4లో..

## నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు

– జిల్లా సర్వసభ్య సమావేశంలో అధికారులను ఆదేశించిన జిల్లాపరిషత్ చైర్మన్

**ఖమ్మం, మార్చి 28 (మనం బ్యూరో) :** వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జెడ్పీ ఛైర్మన్ లింగాల కమల్‌రాజు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజు అద్యక్షతన సాదారణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్రావు అకాల వర్షాల వల్ల పంటనష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునేందుకు ఒక్కో ఎకరానికి 10 వేల రూపాయలను పునరావసం క్రింద అందించేందుకు ప్రకటించారన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో అంశాన్ని ప్రతిపాదించగా సభ్యులు ఆమోదించారు. జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశాలకు జిల్లా స్థాయి అదికారులందరూ హాజరు కావాలని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజు తెలిపారు. పలు మండలాల్లో ప్రజాప్రతినిధులు త్రాగీనీటి సమస్య ఉందని సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాదానమిస్తూ



వేసవి దృష్ట్యా నీటి ఎద్దడి తలెత్తకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను చైర్మన్ ఆదేశించారు. ఆయా మండలాల అధికారులు, ప్రజాప్రతినిదులు సమన్వయంతో సమస్య పరిష్కరించడం జరుగుతుందన్నారు. వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కంటి వెలుగు కార్యక్రమం, ఆరోగ్య మహిళా కేంద్రాల్లో అందించే వైద్యసేవలపై నివేదికను వివరించారు. జిల్లాలో ఒక కరోనా కేసు నమోదు అవ్వడం జరిగిందని, దీనిపై ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. కరోనా పేషెంట్కు ప్రత్యేక వార్డులో చికిత్స అందించడం జరుగుతుందని ఆమె అన్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమంపై మహిళల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఇంకా సబ్ సెంటర్లు ఎక్కడ అవసరమున్నది గౌరవ సభ్యులు ప్రతిపాదించినచో ప్రతిపాదనలు సమర్పించడం జరుగుతుంన్నారు. పంక్షేమ శాఖ అధికారి మహిళాభివృద్ధి, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ పరిధిలోని ఏడు ఐ.సి.డి.యస్ ప్రాజెక్టులలో 1605 మెయిన్ మరియు (235) మిని మొత్తం 1840 అంగన్వాడీ కేంద్రములు నిర్వహించబడుతున్నాయని, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం బాలామృతం కోడి గ్రుడ్లు, మధ్యాహ్నం సంపూర్ణ భోజనం 2లో...

# సీతారాముల కళ్యాణం చూద్దాం రారండి

**భద్రాచలం, మార్చి 28 (మనం న్యూస్) :** లోకాభిరాముని ' శ్రీరామ' నవమి విశిష్టత.. సత్యవాక్కు పరిపాలకుడైన రాముని గొప్పతనం, మంచితనం గురించి మనం ఎన్ని సార్లు చెప్పుకున్నా.. విన్నా తక్కువే. ఈ శ్రీరామ నవమి నాడే లోకాభిరాముడు జన్మదినం, సీతారాముల కళ్యాణం జరిగిన రోజు కూడా.

శ్రీ రామ రామ రామేతి రమే రామే మనోరమే
సహస్రనామ తత్తుల్యం రామనామ వరాననే

సత్యవాక్కు పరిపాలకుడైన శ్రీరాముని జన్మదినం చైత్రశుద్ధ నవమిని శ్రీరామ నవమిగా జరుపుకుంటారు. చైత్ర నవమి అంటే చైత్ర మాసంలోని తొమ్మిదవ రోజు అని అర్థం. ఈ రోజు ప్రాముఖ్యత ఏంటంటే.. రాముడి పుట్టినరోజు, శ్రీ సీతారాముల పెళ్లి రోజు కూడా. ఈ శ్రీరామ నవమి హిందువులకు ఎంతో ముఖ్యమైన పండుగ. శ్రీ మహా విష్ణువు దశావతారాల్లో ఏడోది రామావతారం. దుష్ట శిక్షణ కోసం శ్రీ హరి.. రాముడిగా మానవ రూపంలో భూమిపై అవతరించి ధర్మ సంస్థాపన చేసాడు.

శ్రీరాముడు వసంత ఋతువులో చైత్ర శుద్ధ నవమి, గురువారము నాడు పునర్వసు నక్షత్రపు కర్కాటక లగ్నంలో సరిగ్గా అభిజిత్ ముహూర్తంలో అంటే మధ్యాహ్నం 12 గంటల వేళలో త్రేతాయుగంలో జన్మించాడు. ఆ మహనీయుని జన్మ దినమును ప్రజలు పవిత్రమైన పండుగగా జరుపుకుంటారు. పద్నాలుగు సంవత్సరాలు అరణ్యవాసము ఉండి, రావణ సంహారము చేసిన తరువాత శ్రీరాముడు సీతా సమేతంగా అయోధ్యలో పట్టాభిషిక్తుడైనాడు. ఈ శుభ సంఘటన కూడా చైత్ర శుద్ధ నవమి నాడే జరిగినదని విశ్వాసము.

**చరిత్ర:-** రామాయణంలో అయోధ్యకు రాజైన దశరథుడికి ముగ్గురు భార్యలున్నారు. కౌసల్య, సుమిత్ర, కైకేయి. ఆయనకు ఉన్న బాధ అంతా సంతానం గురించే. సంతానం లేక పోతే రాజ్యానికి వారసులు ఉండరని ఎప్పుడూ బాధపడేవారు. అప్పుడు వశిష్ట మహాముని దశరథ రాజుకు పుత్ర కామేష్టి యాగం చేయమని సలహా ఇచ్చాడు. ఋష్య శృంగ మహామునికి యజ్ఞాన్నినిర్వహించే బాధ్యతను అప్పజెప్పమన్నాడు. వెంటనే దశరథుడు ఆయన ఆశ్రమానికి వెళ్లి ఆయనను తన వెంట అయోధ్యకు తీసుకుని వచ్చాడు. ఆ యజ్ఞానికి తృప్తి చెందిన అగ్ని దేవుడు పాయసంతో నిండిన ఒక పాత్రను దశరథుడికిచ్చి భార్యలకు ఇవ్వమన్నాడు. దశరథుడు అందులో సగ భాగం మొదటి భార్య కౌసల్యకూ, రెండో సగ భాగం చిన్న భార్య యైన కైకేయికి ఇచ్చాడు. వారిద్దరూ వారి వాటాల్లో సగం మిగిల్చి రెండో భార్యయైన సుమిత్రకు ఇచ్చారు. కొద్దికాలానికే వారు ముగ్గురూ గర్భం దాల్చారు. చైత్ర మాసం తొమ్మిదవ రోజైన నవమి నాడు, మధ్యాహ్నం కౌసల్య రామునికి జన్మనిచ్చింది. అలాగే కైకేయి భరతుడికీ, సుమిత్ర లక్ష్మణ శత్రుఘ్నులకు జన్మనిచ్చారు. శ్రీరాముడు ధర్మ సంస్థాపనార్థం అవతరించిన శ్రీ మహా విష్ణువు యొక్క ఏడవ అవతారం. రావణుని అంతమొందించడానికి అవతరించిన వాడు.

**ఉత్సవం :-** ఈ పండగ సందర్భంగా హిందువులు సాధారణంగా తమ ఇళ్ళలో చిన్న సీతా రాముల విగ్రహాలకు కళ్యాణోత్సవం నిర్వహిస్తుంటారు. చివరగా విగ్రహాలను వీధుల్లో ఊరేగిస్తారు. చైత్ర నవరాత్రి (మహారాష్ట్రలో), లేదా వసంతోత్సవం (ఆంధ్రప్రదేశ్ లో) తో తొమ్మిది రోజులు పాటు సాగే ఈ ఉత్సవాలను ముగిస్తారు. ఇటీవల జరిపిన జ్యోతిష శాస్త్ర పరిశోధనల ఆధారంగా శ్రీరాముడు క్రీ.పూ శాలివాహన శకం 5114, జనవరి 10 న జన్మించినాడని పరిశోధన ద్వారా తెలియజేశారు.

**ఉత్సవంలో విశేషాలు :-** ఆలయ పండితులచే నిర్వహించబడే సీతారాముల కళ్యాణ ఉత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తుంటారు. బెల్లం, మిరియాలు కలిపి తయారు చేసే పానకం చాలా మందికి ప్రీతిపాత్రమైనది. ఉత్సవ మూర్తుల ఊరేగింపు. రంగు నీళ్ళు చల్లుకుంటూ ఉల్లాసంగా వసంతోత్సవం సాగుతుంది. ఈ సందర్భంగా హిందువులు ఉపవాస దీక్షను పాటిస్తారు. లేదా పరిమితమైన ఆహారం స్వీకరిస్తారు. దేవాలయాలను అందంగా విద్యుద్దీపపు కాంతులతో అలంకరిస్తారు. రామాయణాన్ని పారాయణం చేస్తారు. శ్రీరామునితో బాటు సీతాదేవిని, లక్ష్మణుని, ఆంజనేయుని కూడా ఆరాధిస్తారు.

భద్రాచలంలో రామదాసుచే కట్టబడిన రామాలయంలో ప్రతి సంవత్సరం ఈ ఉత్సవం అంగరంగ వైభవంగా చేస్తారు. ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి తన తలమీద సీతారామ కళ్యాణ సందర్భంగా తలంబ్రాలకు వాడే ముత్యాలను తీసుకుని వస్తాడు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా శ్రీరామ కళ్యాణం ఎంతో ఘనంగా జరుగుతుంది. రామ నవమి నాడు ప్రత్యేక పూజలు చేయడం, కళ్యాణం నిర్వహించడం, రామ మంత్రాలు జపించడం వల్ల వెయ్యి రెట్ల శుభ ఫలితం కలుగుతుందని పండితులు చెబుతున్నారు.

హిందువుల ఆరాధ్య దైవం శ్రీరాముడు. ఈ చైత్ర శుద్ధ నవమి నాడు తెలంగాణాలోని భద్రాచలంలో సీతారామ కళ్యాణ ఉత్సవాన్ని వైభవోపేతంగా జరుపుతారు. దేశములో రాముడి గుడి లేని వీధి ఉండదు అంటే అతిశయోక్తి కాదేమో. శ్రీరామ నవమి వస్తుందంటే చాలు ఊరువాడా సందడే సందడి. శ్రీరామ నవమి రోజున వేకువజామునే నిద్ర లేచి శుచిగా స్నానమాచరిస్తారు. దేవుడి మందిరం శుభ్రం చేసుకున్నాక దీపారాధన చేస్తారు. అలానే శ్రీ రామునికి పండ్లు, తులసి ఆకులని, పూలని, ప్రసాదాన్ని సమర్పిస్తారు. ఈ శ్రీరామ నవమి రోజున దేశంలో రామాలయం ఉన్న ప్రాంతాల్లోనే కాదు.. ఊరువాడా కూడా రాములోరి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిపిస్తారు. వడపప్పు, పానకం రాములవారి కళ్యాణానికి ప్రసాదంగా పెట్టి అందరికీ నైవేద్యంగా పంచిపెడతారు. ఈ పానకం, వడపప్పు సేవించడం వలన శరీరంలోని అధిక ఉష్ణోగ్రతలు నియంత్రణలో ఉంటుంది. అంతేకాదు ' చలువ' కూడా చేస్తుంది.

భద్రాచలం స్వామివారి కళ్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడం జరిగింది. భక్తులకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను దేవస్థానం అధికారులతో పాటు రెవెన్యూ అధికారులు కూడా పూర్తి ఏర్పాట్లు చేశారు స్వామి వారి కల్యాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కె సి ఆర్ , గవర్నర్ తమిళ సై , హిమాచల ప్రదేశ్ గవర్నర్ బండారు దత్తాత్రేయ రాష్ట్ర మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి , పువ్వాడ అజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ అనుదీప్ జిల్లా ఎస్పీ వినీత్ తో ఇతర అధికారులతో పాటు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ప్రజా ప్రతినిధులు అధికారులు కూడా స్వామివారి కళ్యాణానికి వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది

# కేంద్రానికి చిత్తశుద్ధి లేదు

**– డబ్ల్యూఈఈ పథకం పై కేంద్ర మంత్రి సమాధానం పట్ల నామ అసంతృప్తి**

**ఖమ్మం, మార్చి 28 (మనం బ్యూరో) :** ఎకనామిక్ ఆఫ్ ఉమెన్ ఎంట్రప్రెన్యూర్స్ అండ్ స్టార్టప్స్ బై ఉమెన్ ( డబ్ల్యూఈఈ ) పథకానికి సంబంధించి కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఇచ్చిన సమాధానంపై బీ ఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రశ్న ఒకటైతే సమాధానం మరొకటి ఇచ్చారన్నారు. అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా దాటవేయడమేమిటని ప్రశ్నించారు. డబ్ల్యూఈఈ పథకం కింద దేశంలోని మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ఏమేమి చర్యలు తీసుకున్నారో తెలియజేయాలని ఎంపీ నామ లోక్సభలో కేంద్ర ప్రభుత్వాన్ని లిఖితపూర్వకంగా ప్రశ్నించారు. దేశ వ్యాప్తంగా ఇప్పటి వరకు ఇంక్యుబేషన్ , యాక్సిలరేషన్ సపోర్ట్ ప్రోగ్రామ్ సహా ఈ కార్యక్రమం కింద లబ్ధిపొందుతున్న మహిళల సంఖ్య, గ్రామీణ ప్రాంతాల్లోని మహిళల కోసం ప్రత్యేకించి దీర్ఘకాలిక , స్వల్పకాలిక కోర్సులు, కార్యక్రమాలకు ఏమైన ప్రణాళిక ఉందా ? అని ప్రశ్నించారు. అయితే ఈ విషయమై కేంద్ర నైపుణ్యాభివృద్ధి, పారిశ్రామిక వ్యవస్థాపకత మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఇచ్చిన సమాధానం సక్రమంగా లేదన్నారు. మహిళల కోసం దీర్ఘకాలిక, స్వల్పకాలిక కోర్సులు, నిధులు, ఇతర కార్యక్రమాలు గురించి అడిగితే వివరాలు ఇవ్వకుండా ఏదేదో చెప్పుకొచ్చారని నామ తెలిపారు. కొత్త కార్యక్రమాలకు ఏమైన ప్లాన్ చేస్తున్నారా? అని అడిగితే దానికి కూడా సమాధానం లేదన్నారు. డబ్ల్యూఈఈ పథకం కింద చేపడుతున్న కార్యక్రమాలకు జర్మన్ సంస్థ జిఐజి మద్దతు ఇచ్చి సహకరిస్తుందన్నారు. కేంద్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ భాగస్వామ్యంతో దేశంలోని మహిళల నేతృత్వంలోని సంస్థల కోసం ప్రేమ్ వర్క్ పరిస్థితులను మెరుగుపర్చడం కోసం 2018లో డబ్ల్యూఈఈ ప్రాజెక్టును ప్రారంభించడం జరిగిందన్నారు. పారిశ్రామిక వేత్తల కోసం వేగవంతమైన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. తెలంగాణ, మహారాష్ట్ర, రాజస్థాన్, తదితర ఎనిమిది రాష్ట్రాల్లో మహిళా వ్యాపార సంస్థలను పెంచడానికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు దేశ వ్యాప్తంగా 908 మంది మహిళా పారిశ్రామిక వేత్తలకు డబ్ల్యూఈఈ ప్రాజెక్టులో భాగస్వామ్యం ఉందన్నారు. తెలంగాణలోని 26 జిల్లాల్లో ఈ పథకం అమలులో ఉందని కేంద్ర మంత్రి తెలిపారు.

# వేసవిలో నీటి ఎద్దడి...

(మొదటి పేజీ తరువాయి)

అంగన్వాడి కేంద్రంలో అందించడం జరుగుతున్నదని మహిళా సంక్షేమ అధికారి నివేదిక వివరించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా మహాత్మాగాంధీ జాతీయ గ్రామాణ ఉపాధి హామీ పథకము క్రింద 2022-23 ఆర్థిక సంవత్సరమునకు 81.16 లక్షల పనిదినములతో రూ.347.37 కోట్లతో లేబర్ బడ్జెట్టు శ్రీయుత కమీషనర్, గ్రామీణాభివృద్ధి శాఖ, తెలంగాణ వారు లక్ష్యముగా ఇవ్వడం జరిగిందని 3,03,797 కుటుంబాలలోని 6,44,673 మందికి జాబ్కార్డులు జారీచేయడం జరిగిందన్నారు. దీనికి గాను రూ.115.13 కోట్లు ఖర్చుచేయడం జరిగిందన్నారు. ఒక కుటుంబానికి సరాసరి 39 రోజులు పనులు కల్పించడం జరిగిందని వివరించారు. అర్హత కలిగిన వారికి ఆసరా పింక్షన్లపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ సుమారు 6 వందల దరఖాస్తుల్లో ఈ.కె.వై.సి సమస్య ఉన్నట్లు ఆధార్ అప్డేట్, ఐరిస్ రెండు సరిచేయాల్సి ఉందన్నారు. త్వరితగతిన సరిచేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, డి.సి.ఎం.ఎస్ ఛైర్మన్ రాయల శేషగిరిరావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వి.వి.అప్పారావు, విద్యుత్, వైద్య ఆరోగ్య, సంక్షేమ, మిషన్ భగీరథ, గ్రామీణాభివృద్ధి తదితర శాఖల జిల్లా అధికారులు, జడ్పీటీసీలు, ఎం.పి.పిలు, తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీ పనులు పూర్తి...

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి పేర్కొన్నారు. వైద్య కళాశాలలో చదివే పిల్లల కోసం ప్రత్యేకంగా హాస్టల్ ఏర్పాటు చేయాలని, జిల్లాలలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ ప్రైవేట్ భవనాలను పరిశీలించి , అక్కడ అవసరమైన మరమ్మత్తులు చేయాలని మంత్రి సూచించారు. వైద్య కళాశాల ఏర్పాటుకు అవసరమైన బెడ్ల సంఖ్యను జిల్లా ఆస్పత్రికి అనుబంధంగా నిర్మించాలని, ఆ పనులు త్వరితగతిన పూర్తి కావాలని మంత్రి ఆదేశించారు.

మహిళల కోసం ప్రారంభించిన ఆరోగ్య మహిళా కేంద్రాలను మరింత విస్తృతంగా వినియోగించాలని, కరీంనగర్ జిల్లాలో అధిక సంఖ్యలో మహిళల భాగస్వామ్యం చేస్తూ మంచి ఫలితాలు సాధించారని, అదేవిధంగా ఇతర జిల్లాల్లో సైతం అమలు చేయాలని మంత్రి తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమం పై కలెక్టర్లు ప్రజాప్రతినిధులు నిరంతర పర్యవేక్షణ చేయాలని, ప్రతి జిల్లా కేంద్రంలో టీఫా స్కానింగ్ యంత్రం అందుబాటులో ఉంచామని, దీని పై విస్తృత ప్రచారం కల్పించి అవసరమైన గర్భిణీ స్త్రీలు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితులలో పరీక్ష నిర్వహణకు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. ఆకస్మిక గుండెపోటు నివారణకు చేపట్టిన సిపిఆర్ శిక్షణ వివిధ వర్గాల ప్రజలకు పకడ్బందీగా అందించాలని అన్నారు. దేశంలోనే అవయవ దానంలో తెలంగాణ ప్రథమంగా నిలిచిందని, ఇదే స్ఫూర్తి భవిష్యత్తులో కొనసాగిస్తూ అవయవదానం చేయడానికి ముందుకు వచ్చే విధంగా ప్రజలలో అవగాహన కార్యక్రమాలు కొనసాగించాలని మంత్రి సూచించారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ, ఎన్నికల సంఘం అనుమతులు పొంది, ఐవిఎం గోడౌన్ ను వేరే చోటికి మార్చి, గోడౌన్ లను వైద్య కళాశాల అవసరాలకు మార్చుకున్నట్లు తెలిపారు. జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ఎమర్జెన్సీ ఐసియు వార్డు, ఎంఆర్ఐ లు మంజూరు చేయాలన్నారు. జిల్లా ప్రధాన ఆసుపత్రి, వైద్య కళాశాలలు ఎదురెదురుగా ఉన్నందున, అవసరాల రీత్యా రోడ్డు దాటేప్పుడు ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉన్నందున ఫుట్ ఓవర్ బ్రిడ్జి మంజూరు చేయాలన్నారు. 15 మే కల్లా పనులు పూర్తిచేస్తామని ఆయన అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, రోడ్లు, భవనాల శాఖ కార్యాలయాన్ని ఖాళీ చేయించి, స్వాధీనం చేసుకున్నట్లు, ఆ కార్యాలయంలో గరల్స్ హాస్టల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లా వైద్య, ఆరోగ్యాధికారి పాత కార్యాలయంలో బాలుర హాస్టల్ ఏర్పాటుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. భవనాలకు పెయింటింగ్ వేయించి, అవసరం ఉన్న రీత్యా టాయిలెట్స్, ఇతర సదుపాయాల కల్పన చేయనున్నట్లు ఆయన అన్నారు. పౌరసరఫరాలు, గిరిజనాభివృద్ధి అధికారి కార్యాలయాలు కలుపుకొని లెక్చర్ హాళ్లు, అనాటమి ఇతర కావాల్సిన ఏర్పాట్లు చేయనున్నట్లు ఆయన తెలిపారు. 15 మే కల్లా పనులు పూర్తి చేసి, అందుబాటులోకి తెస్తామని కలెక్టర్ అన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. మాలతి, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, టి.ఎస్.ఎం.ఐ. డి.సి. ఇఇ ఉమామహేశ్వరరావు, డిఇ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఉగాది మహానంది జాతీయ పురస్కారానికి ఐలయ్య ఎంపిక

**ఖమ్మం, మార్చి 28 (మనం న్యూస్) :** తెలుగు వెలుగు సాహితీ వేదిక ఉగాది మహానంది జాతీయ పురస్కారానికి రూరల్ మండలం మంగళ గూడెం హైస్కూల్ ఉపాధ్యాయుడు ,కవి రచయిత పంజాల ఐలయ్య ను ఎంపిక చేసినట్లు ఆ వేదిక ఛైర్మన్ పోలోజు రాజకుమార్ తెలిపారు. విద్య ,సాహితీ సేవా రంగంలో సేవలు అందించినందుకు పురస్కారానికి ఎంపికైనారని ఆయన పేర్కొన్నారు.హైదరాబాద్ త్యాగరాజ గాన సభలో ఏప్రిల్ 2 న మహానంది జాతీయ పురస్కారాన్ని ప్రముఖుల చేతుల మీదుగా అందజేయనున్నారు.



తెలంగాణ రాష్ట్రం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును, దాశరథి సాహిత్య స్మారక పురస్కారం, సినారె పురస్కారం,వివేకానంద ఎక్సలెన్స్ జాతీయ పురస్కారం తదితర పలు పురస్కారాలను అందుకున్నారు. మహానంది జాతీయ పురస్కారానికి ఎంపికైన ఐలయ్య ను జడ్పీటిసి యండపల్లి వరప్రసాద్, ఎంపిపి బెల్లం ఉమ,సర్పంచ్ యండపల్లి రాధిక ,విద్యా కమిటీ ఛైర్మన్ వే.ముల దేవేంద్రమ్మ ,పలువురు ఖమ్మం సాహితీ వేత్త లు అభినందనలు తెలిపారు.

## 3న మాణిక్యారంలో బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

**కారేపల్లి, మార్చి 28 (మనం న్యూస్) :** బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 3వతేదీన మండల పరిధిలోని మాణిక్యారంలో జరగబోయే ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు పెద్దబోయిన ఉమాశంకర్, ఇస్లావత్ బన్సీలాల్ అన్నారు. మంగళవారం కారేపల్లిలోని పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ పార్టీ అధినాయకత్వం ఆదేశాలతో వైరా శాసన సభ్యులు లావుడ్యా



రాములు నాయక్ నాయకత్వంలో మండల పరిధిలోని మాణిక్యారం, ఎర్రబోడు, మొట్లగూడెం, కోమట్లగూడెం, కొమ్ముగూడెం, సీతారాంపురం, చిన్నమడెంపల్లి, వెంకటియాతండా, గాదెపాడు, గిద్దవారి గూడె గ్రామాలకు సంబంధించిన ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ ఆయా గ్రామపంచాయతీలకు చెందిన నాయకులు కృషి చేయాలన్నారు. పార్టీ ఆత్మీయ సమ్మేళనాతతో భవిష్యత్తు దిశానిర్దేశం జరుగుతుందని, కార్యకర్తలకు, నాయకులకు మధ్య ఉన్న సమన్వయ లోపం పోతుందన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలపడేందుకు స్థానిక నాయకులు ఈ సమ్మేళనాన్ని వినియోగించుకొని భారీ ఎత్తున హాజరు కావాలన్నారు.

## వికలాంగులకు బస్సు పాసులు పంపిణీ

**దమ్మపేట, మార్చి 28 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట పంచాయతీ ఆఫీసులో టిఎస్ఆర్టిసి సత్తుపల్లి వారి ఆధ్వర్యంలో వికలాంగులకు బస్సు పాసులను జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ నిజంగా ఇది చాలా మంచి కార్యక్రమాని వికలాంగులకు బస్సు పాసులను పంపిణీ చేసిన టిఎస్ఆర్టిసి వారికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు పంచాయతీ కార్యదర్శి పసుపులేటి కృష్ణ వైస్ సర్పంచ్ యుగంధర్ ఆర్టీసీ కండక్టర్ కంభంపాటి విశ్వేశ్వరరావు టౌన్ అధ్యక్షులు యార్లగడ్డ బాబు పుల్లారావు పాల్గొన్నారు.

## ఘనంగా రావి వీర వెంకయ్య వర్ధంతి

**దమ్మపేట, మార్చి 28 (మనం న్యూస్) :** మండలంలోని ముష్టిబండ గ్రామంలో. సిపిఎం నాయ కులు అమరజీవిరావి వీర వెంకయ్య 31వ వర్ధంతి సభ ఘనంగా నిర్వహించారు. ఈ సభలో ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ భద్రాద్రి కొత్త గూడెం జిల్లా సెక్రెటేరియట్ మెంబెర్ కొక్కెరపాటిపుల్లయ్య హాజరై స్మారక స్థూపం వద్ద పార్టీ జెండాను ఎగురవేశారు.



వీరవెంకయ్య చిత్రపటానికి పూలమాల జిల్లా కమిటీ సభ్యులు పిట్టల అర్జున్ వేశారు. తరువాత జిల్లా కమిటీ సభ్యులు దొడ్డాలక్ష్మి నారాయణ అధ్యక్షతనసభ కార్యక్రమం జరిగింది. ఈ సభలో జిల్లా సెక్రటేరియట్ మెంబర్ కే పుల్లయ్య జిల్లా కమిటీ సభ్యులు పిట్టల అర్జున్ దొడ్డాలక్ష్మీనారాయణ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి పేదలు కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు కోసం వారి సమస్యల పరిష్కారం కోసం మిలిటెంట్ పోరాటాలు చేశారని ఘనంగా నివాళులు అర్పించారు. ఏప్రిల్ 5న జరిగే ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఇంకా ఈ సభలో ముష్టిబండ శాఖ కార్యదర్శి. కొలిక్కి పోగుశ్రీనివాసరావు, జగపతి, లక్ష్మినారాయణ, ఆరుకట్ల రాంప్రసాద్, కే.ప్రశాంత్. రావి వెంకటరమణ రావు. చీకటిలక్ష్మీనారాయణ. కూకలకుంట చిట్యారావు. సిపిఐ నాయకులు. కే సత్య నారాయణ తంగెళ్ళ మూడి రమేష్. నాగు. కే. కృష్ణయ్య. కే.వెంకటేశ్వరరావు. గ్రామ పెద్దలు. తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య మహిళ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

**ఖమ్మం, మార్చి 28 (మనం బ్యూరో) :** మహిళ ఆరోగ్యం ఇంటికి సౌభాగ్యం అనే తలంపుతో రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య మహిళా కేంద్రాలను ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం కలెక్టర్ రఘునాథపాలెం మండలంలోని మంచుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటుచేసిన ఆరోగ్య మహిళ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళలను సంపూర్ణ ఆరోగ్యవంతులు చేయడమే ఆరోగ్య మహిళ కేంద్రాల లక్ష్యమని అన్నారు. మహిళా ఆరోగ్య కేంద్రాల ద్వారా 8 విభాగాల్లో మహిళలకు అవసరమైన పరీక్షలు నిర్వహించి, వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి తదుపరి చికిత్సను పూర్తి ఉచితంగా అందించేందుకు ఆరోగ్య మహిళా కేంద్రాలు దోహదపడతాయని ఆయన తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ప్రత్యేకంగా 100 ఆరోగ్య మహిళా కేంద్రాలను ప్రారంభించిందని, ఇందులో భాగంగా జిల్లాలో 6 ఆరోగ్య మహిళా కేంద్రాలను ఏర్పాటు చేసుకున్నామని కలెక్టర్ అన్నారు. ఇట్టి కేంద్రాలు ఖమ్మం రూరల్ మండలం ఎంవి పాలెం, వైరా, బోనకల్, కామేపల్లి, కల్లూరు మండలం చెన్నూరు లలో ఏర్పాటుచేసామన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు ఆరోగ్య మహిళా కేంద్రం నిర్వహణ పట్ల విస్తృత ప్రచారం నిర్వహించి, మహిళలందరికీ వైద్య సేవలు అందే విధంగా కృషి చేయాలని ఆయన అన్నారు. ఆరోగ్య మహిళా కేంద్రాలకు వచ్చిన మహిళలతో కలెక్టర్ ఇంట్రాక్ట్ అవుతూ, మహిళలకు ఆరోగ్య మహిళా కేంద్రాల ద్వారా 8 విభాగాల్లో పరీక్షలను చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే వారి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. ప్రాథమిక దయాగ్నొస్టిక్, క్యాన్సర్ స్క్రీనింగ్,



సూక్ష్మ పోషక లోపాలు, మూత్ర నాళ ఇన్ఫెక్షన్ లు, పి.ఐ.డి., పిసిఓఎస్., కుటుంబ నియంత్రణ, రుతుస్రావ సమస్యలు, మెనోపాజ్ మేనేజ్మెంట్, లైంగిక వ్యాధులు, శరీర బరువు అంశాలు ఆరోగ్య కేంద్రంలో పరీక్షించడం జరుగుతుందని ఆయన తెలిపారు. మహిళల్లో ఉన్న పోషకాహార లోపం నివారణ కోసం క్లినిక్ లో అవసరమైన పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందిస్తున్నట్లు ఆయన అన్నారు. క్లినిక్ కు వచ్చే మహిళల వివరాలను ప్రత్యేక యాప్ లో పకడ్బందీగా నమోదు చేయాలని ఆయన తెలిపారు. అవసరమైన వైద్య చికిత్సల కోసం రిఫరల్ చేసిన కేసులను ఆశా కార్యకర్తల ద్వారా ఫాలోఅప్ చేయాలని కలెక్టర్ సూచించారు. మహిళలు ఆరోగ్య మహిళా కేంద్రంలో ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, వైద్యాధికారి డా. సంధ్యారాణి, రఘునాథపాలెం ఎంపీడీఓ రామకృష్ణ, తహసీల్దార్ నర్సింహారావు, సిబ్బంది, పాల్గొన్నారు.

## ఎన్నికల సామాగ్రి భద్రతపై జాగ్రత్తగా వ్యవహరించాలి

### – జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

**ఖమ్మం, మార్చి 28 (మనం బ్యూరో) :** ఎన్నికల సామాగ్రి భద్రత విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయ వెనుక భాగాన ఏర్పాటుచేసిన ఇవిఎం గోడౌన్ ను వివిధ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తెరిచారు. ఇసిఐఎల్ నుండి 2,197 వివి ప్యాడ్స్ జిల్లాకు చేరినట్లు, వాటిని భద్రపరచుటకు గోడౌన్ తెరిచినట్లు ఆయన అన్నారు. వివి ప్యాడ్ లను స్కాన్ చేసి భద్రపరచాలన్నారు. గోడౌన్ లోపల భద్రతకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. చెదలు పట్టకుండా చర్యలు తీసుకోవాలని, అగ్నిమాపక పరికరాలు పనిచేసే విధంగా ఉండునట్లు చూడాలని ఆయన అన్నారు. భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, జెడ్పి సిఇఓ వి.వి. అప్పారావు, పీఆర్ ఇఇ కెవికె. శ్రీనివాస్, కలెక్టరేట్ ఎన్నికల పర్యవేక్షకులు రాంబాబు, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి కమర్తపు మురళి, బిజెపి పార్టీ ప్రతినిధి జి. విద్యాసాగర్, సీపీఐ పార్టీ ప్రతినిధి జి. లక్ష్మీనారాయణ, సిపిఎం పార్టీ ప్రతినిధి ఆర్. ప్రకాష్, ఐఎన్సిపార్టీ ప్రతినిధి ఎస్కె. తాజోద్దీన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మర్రి శ్రీనివాస్, అధికారులు వున్నారు.

**తహసీల్దార్, పోలీస్ స్టేషన్ నూతన భవనాల నిర్మాణాలను పరిశీలించిన కలెక్టర్**

భవన నిర్మాణాల్లో వేగం పెంచి, ఏప్రిల్ నెలాఖరుకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అధికారులను



ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ రఘునాథపాలెం మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న తహసీల్దార్, పోలీస్ స్టేషన్ నూతన భవనాల నిర్మాణ పురోగతిని క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. తహసీల్దార్ కార్యాలయ భవనంలో తహసీల్దార్ గది, సిబ్బంది గది, రికార్డు రూమ్ లను పరిశీలించారు. వీడియో కాన్ఫరెన్స్ సిస్టం ఏర్పాటు గురించి అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది టాయిలెట్స్ తో పాటు, పబ్లిక్ టాయిలెట్స్ ల నిర్మాణం చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ భవనంలో వాష్ రూం, వెయిటింగ్ షెడ్లు, రిషెప్షన్, ఫెలిసిటేషన్ సెంటర్, పార్క్ కు ప్రణాళిక చేయాలన్నారు. పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలన్నారు. ముందు ఖాళీ స్థలంలో మంచి మొక్కలు నాటుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా రఘునాథపాలెం మండల తహసీల్దార్ నర్సింహారావు, ఎంపిడిఓ రామకృష్ణ, పీఆర్ ఎఇ ఆదిత్య రాజు, అధికారులు తదితరులు ఉన్నారు.

## సత్వరమే పంట నష్టం సర్వే పూర్తి చేయాలి

### తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

**కొణిజర్ల, మార్చి 28 (మనం న్యూస్) :** రాష్ట్రంలో అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలను సత్వరమే పంట నష్టం సర్వే పూర్తి చేయాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. మంగళవారం మంగాపురం,



లక్ష్మీపురం, పెద్ద రాంపురం గ్రామాలలో మంగళవారం పంటల పరిస్థితిని తెలంగాణ రైతు సంఘం బృందం పరిశీలించింది, ఈ సందర్భంగా బొంతు రాంబాబు మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా క్రింద పడి దెబ్బతిన్ని పదిహేను రోజుల అవుతున్నా అధికారులు సర్వే కి రాకపోవడంతో అర కొరగా పండిన మొక్కజొన్న కంకులు ఏమి చేయాలో రైతులకు అర్థం కావడంలేదన్నారు. స్థానిక వ్యవసాయ అధికారులు దృష్టి కి రైతులు తీసుకుపోతే ప్రభుత్వ గైడులైన్స్ రాలేదని సమాధానం వినిపిస్తోంది అని అన్నారు. క్రింద పడిన మొక్కజొన్న పంట కంకులు విరవడానికి పదివేలు రూపాయలు కూలీలు ఖర్చు అవుతోందన్నారు. ప్రభుత్వ అధికారులు నిబంధనలు పేరుతో పంట నష్టం తక్కువ నమోదు చేయటం కు ప్రయత్నం చేయడం సరికాదని అన్నారు. సత్వరమే పంట నష్టం సర్వే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు తాళ్ళపల్లి కృష్ణ, రైతు సంఘం మండల నాయకులు దుగ్గినేని అజయ్, కావూరి సత్యనారాయణ, బానోత్ హరిచంద్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సంకల్ప సత్యాగ్రహ దీక్ష

**– సంఘీభావం తెలిపిన టిడిపి, సిపిఐ, సిపియం నాయకులు**

**– రాహుల్‌పై అనర్హత వేటు వేయడం ప్రజాస్వామ్యానికి భంగపాటు : రాంరెడ్డి గోపాల్ రెడ్డి**



**ఇల్లందు, మార్చి 28 (మనం న్యూస్)** : రాహుల్ గాంధీ పై పార్లమెంట్ సభ్యత్వం అనర్హత వేటుకు నిరసనగా ఇల్లందు జగదాంబ సెంటర్‌లో మంగళవారం సంకల్ప సత్యగ్రహ దీక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి మార్గదర్శక నిలిచి,దేశం కోసం ప్రాణ త్యాగం చేసినటువంటి నెహ్రూ. గాంధీ,ఇందిరా గాంధీ,రాజీవ్ గాంధీ 140కోట్ల ప్రజా గోంతుక అయినటువంటి రాహుల్ గాంధీ పై వేసిన పార్లమెంట్ సభ్యత్వ అనర్హత వేటు వేయడం ప్రజా స్వామ్యాని కి గొడ్డలి పెట్టుగా భావిస్తున్నామన్నారు. అనేక పర్రిశమలు నెలకొల్పి దేశాన్ని సుసంపన్న దేశంగా తీర్చి దిద్దిన ఘనంగా నెహ్రూగాంధి,ఇందిరా గాంధీ,రాజీవ్ గాంధీ కు కాంగ్రెస్ పార్టి కే దక్కుతుందన్నారు. రాహుల్‌గాంధీపై వేటు వేడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనన్నారు. రాహుల్ గాంధీ కోసం జైలుకు వెళ్ళడానికి సిద్ధమేనన్నారు. ఈ సత్యగ్రహ దీక్షలో ఇల్లందునియోజకవర్గ ఏ. బి. బ్లాక్ అధ్యక్షులు జలిల్,తాడెం సామ్రాట్, మండల,టౌన్ అధ్యక్షులు పులి సైదులు,దొడ్డా డానియల్,బేతం పుడి సొసైటి చెర్మెన్ లక్కినేని సురేందర్,దళ్ సింగ్,అడ్వకేట్ అరెం పాపారావు, కామేపల్లి, గార్ల, బయ్యారం, టేకులపల్లి మండల అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి,ధనియాకుల రామారావు, కంబాల ముసలయ్య,భుక్యా దేవా నాయక్, బయ్యారం మండల ప్రచార కార్యదర్శి మోహన్ జీ,ఇల్లందు మండల,టౌన్ వర్కింగ్ ఎట్టి హరిక్రిష్ణ,సుదర్శన్ కోరి,. ఐ ఎన్ టి యు సి. నాయకులు. లింగాల జగన్నాధం, మహబూబ్, పట్టణ, మండల ప్రధాన కార్యదర్శులు జాఫర్,పూనెం శ్రీరాములు ,పట్టణ ,మైనార్టీ సెల్ అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్, మసూద్, తిలక్ నగర్,జగత్రావు పేట సర్పంచ్ లు ధనసరి స్రవంతిరాజు ,కారం భాస్కర్,తాళ్ళగూడెం,బధ్ధు తండా,సీతంపేట ఎంపిటిసి లు నల్లమోతు లక్ష్మయ్య,ఊకే రామక్రిష్ణ,గుండెబోయిన నాగమణి,గార్ల మండల మహిళ అధ్యక్షురాలు గంగ,జిల్లా నాయకులు పుజారి వెంకట్, .ఎన్ ఎస్ యు ఐ. మండల అధ్యక్షుడు చింతల కోటేష్,జర్పల ప్రృధ్వీ నాయక్,ఇల్లందు మండల ఎస్ టి సెల్ అధ్యక్షుడు అజ్మిరా రవి,ఇస్లావత్ సతీష్,ఇల్లందు,కామేపల్లి ఉఫాధ్యక్షులు వల్లాల రాజన్న,దమ్మాలపాటి సత్యానారయణ,కోడెం క్రిష్ణ ప్రసాద్,పూనెం మధు,రాసమల్ల నర్సయ్య,బావుసింగ్,ప్రేమ్ నాయక్, విశ్వనాధం, ముక్తి సాంబశివరావు,మహిళ నాయకులు ఇల్లందు మండల మాజీ ఎంపిపి మోకాళ్ళ వెంకటమ్మ,రమాదేవి,స్వరూపాఅలెం రవి,కాయం రమేష్,గడ్డి శ్రీను,క్రిష్ణ,గంగావత్ రవి నాయక్ తదితరులు పాల్గోన్నారు....

# దళిత అధికారులపై నిందలు వేయడం సరైంది కాదు

**– మాదిగ ఐక్యవేదిక నియోజకవర్గ కమిటీ**




**మణుగూరు, మార్చి 28 (మనం న్యూస్)** : మణుగూరు బహుజన సమాజ్ వాది పార్టీ నియోజకవర్గ నాయకుడు అలెం కోటి వాస్తవాలు తెలియకుండా రెవెన్యూ కార్యాలయం ముందు రిలే నిరాహారదీక్ష పేరుతో టెంట్ వేసి దళిత రెవిన్యూ అధికారి పై నిందలు వేయడం మంచి పద్ధతి కాదని..మాదిగ ఐక్యవేదిక నియోజక కమిటీ అభిప్రాయ పడింది.ఈ ప్రాంతంలో గిరిజనులకు శాసనసభ్యులు రేగా కాంతరావు అనుచరులు అన్యాయం చేశారని మాట్లాడుతున్న అలెం కోటి బాధితులను ఎమ్మెల్యే దగ్గరకు తీసుకువెళ్లి జరిగిన అన్యాయాన్ని ఎందుకు వివరించలేదని ప్రశ్నించారు. మంగళవారం మాదిగ ఐక్యవేదిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ. బహుజన సమాజ్ పార్టీ అంటే మాకు గౌరవం ఉందని. ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తు కు బాటలు వేసిన ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ అంటే బహుజనులకు ఎనలేని గౌరవమని, అటువంటి పార్టీలో నియోజకవర్గ స్థాయిలో పనిచేస్తూ.ఒక దళిత అధికారి పట్ల వివక్ష చూపుతూ..అలెం కోటి నిజాలు తెలుసుకోకుండా మాట్లాడటం అతని అవివేకం అని అన్నారు.ఈ ఏజెన్సీ ప్రాంతంలో దళితులు కూడా వందలాది ఏళ్లుగా గిరిజనులతో కలిసి జీవన కొనసాగిస్తున్నారని.గిరిజనులు అంటే మాకు గౌరవం ఉందని.కావాలని ఒక దళిత రెవెన్యూ అధికారి పై అలెం కోటి టార్గెట్ చేసి అమ్ముడుపోయాడని, మాట్లాడటం సరిఅయిన పద్ధతి కాదని, తను మాట్లాడే పద్ధతి మార్చుకోవాలని కమిటీ వారు అన్నారు. అధికారి అమ్ముడుపోయినట్టు ఆధారాలు ఉంటే , చేతనైతే పై అధికారులకు పిర్యాది చెయ్యాలి తప్ప నోటికి వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని అన్నారు. వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే మంచిదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఐక్య వేదిక నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శి రావులపల్లి రామమూర్తి, గద్దల నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శులు పొడుతూరి ప్రసాద్ ,పొడుతూరి విక్రమ్, ఉపాధ్యక్షుడు గంగరపు రమేష్,యువజన అధ్యక్షుడు బంధు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల ఫ్లెక్సీ ఆవిష్కరణ



**కారేపల్లి, మార్చి 28 (మనం న్యూస్)** : కారేపల్లి రైల్వే స్టేషన్ సమీపంలొని శ్రీ విఘ్నేశ్వర విశ్వేశ్వర సీతారామాంజనేయ దేవస్థానం బ్రహోత్సవాల ప్రచార ఫ్లెక్సీలు మంగళవారం ఆలయంలొ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి గుండు రామచంద్రమూర్తి మాట్లాడుతూ ఆలయం 60సంవత్సరాలు పూర్తికావడంతొ ఏప్రిల్ 13వతేదీ నుండి షష్ట్యబ్ది కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ 13వతేదీన సాయంత్రం 5గంటలకు దేవాలయంలొ మామిడి తోరణంతో ఆహ్వానం, 14వతేదీ ఉదయం 8గంటల నుండి గణపతిపూజా, పుణ్యాహావాచనము, పంచగవ్యప్రాశన, దీక్షాధారణ, మండప ఆరాధాన, గోపూజ జపాలు, ధ్వజా ఆవరోహణ, గోపురాలకు, కలశాలకు, విగ్రహాలకు, అభిషేకాలు, వస్త్రాలంకరణ, కుంకుమపూజ, నివేదన నీరాజన మహామంత్రపుష్పములు, తీర్ధప్రసాద వినియోగము, 15వతేదీ ఉదయం మంగళధ్వని, సుప్రభాతం, మండప పూజలు, విశేషహోమాలు, పూర్ణాహుతి, సన్మానం, ఆశీర్వచము, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం, సాయంత్రం 6గంటలకు గ్రామోత్సవం, ధ్వజారోహణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలొ పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈకార్యక్రమంలొ సురేందర్ మనియర్, చిన్ని శ్రీనివాస్‌రావు, ఎర్రా నరసింహారావు, సూర్యదేవర వెంకటేశ్వరరావు, భీమవరపు సూర్యప్రకాశ్, అరకాల బాలకృష్ణ తదితరలు పాల్గొన్నారు.

# పిచ్చి కుక్క స్వైర విహారం

**– ఆరేళ్ల చిన్నారిపై దాడి**



**కల్లూరు, మార్చి 28 (మనం న్యూస్)**: పట్టణానికి చెందిన ఆరేళ్ల చిన్నారి కారుణ్య పాఠశాల నుంచి ఇంటికి వచ్చిన సమయంలో పిచ్చికుక్క దాడి చేసి గాయపరిచిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. శీలం నాగరాజు, అంజలి దంపతుల కుమార్తె ఆరేళ్ల చిన్నారి కారుణ్య తమ ఇంటి సమీపంలోని విజ్ఞాన్ స్కూల్ కి వెళ్లి, మధ్యాహ్నం స్కూలు అయిపోయిన తర్వాత తన ఇంటికి చేరుకొని నీళ్ల తొట్టి వద్ద కాళ్లు కడుక్కుంటుండగా, అప్పటివరకు పాడి గేదె మీద దాడి చేస్తున్న పిచ్చికుక్క ఒక్కసారిగా చిన్నారి పైబడి క్రింది పెదవి ఊడి పడేలాగా కరిచింది, కాళ్లు చేతుల మీద కూడా పెద్ద పెద్ద గాయాలు చేసింది. అప్పుడే పని నుంచి ఇంటికి వచ్చిన చిన్నారి తల్లి అంజలి ఈ పరిస్థితి గమనించి పెద్ద పెద్దగా కేకలు వేయటంతో ఆ పిచ్చి కుక్క చిన్నారిని విడిచిపెట్టి పారిపోయింది. తమ ఇరుగు,పొరుగు వారితో కలిసి ఆ చిన్నారిని పట్టణంలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి ప్రధమ చికిత్స చేయించి అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# విద్యార్థులు అభివృద్ధి చెందటం మా లక్ష్యం



**తల్లాడ, మార్చి 28 (మనం న్యూస్)**: అన్నారుగూడెం జిల్లా పరిషత్ ని ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు ద్వారా పరీక్షా సామాగ్రి ,పెన్నులు, జామెట్రీ బాక్స్ లు అందించటం అభినందనీ యమని తల్లాడ మండల విద్యాశాఖ అధికారి నెమ్మకంటి దామోదర్ ప్రసాద్ అన్నారు. ఈ ట్రస్ట్ ద్వారా అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమని అన్నారు.ఎదవ తరగతి విద్యార్థులు క్రమశిక్షణతో ఎటువంటి భయాందోళనకు , ఒత్తిడికి గురికాకుండా , సమయపాలన పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య అన్నారు. ట్రస్ట్ స్థాపించిన రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అన్నారు గూడెం విద్యార్థినీ,విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందించిడం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి రమేష్ అన్నారు. తన భార్య పేరున ట్రస్ట్ స్థాపించి సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విశ్రాంత ఉపాధ్యాయులు పరిశ పుల్లయ్య ఆదర్శనీయులు అని వక్తలు అన్నారు.ఈ కార్యక్రమంలోట్రస్టు సభ్యులు మహంకాళి స్వరాజ్యలక్ష్మి ,గోండ్యాల మురళీకృష్ణ, ఉపాధ్యాయులు మాదినేని నరసింహారావు ,పులి వెంకటేశ్వర్లు, ఎంఎం రాజకుమారి , శారదాదేవి , సునీత, సుచరిత పాల్గొన్నారు.

# దయచేసి నన్ను ఆదుకోండి

**– దాతల కోసం ఎదురుచూపు**



**దమ్మపేట, మార్చి 28 (మనం న్యూస్)** : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మల్కారం గ్రామానికి చెందిన గుర్రాల ధనలక్ష్మి కిడ్నీ వ్యాధి మరియు గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు జబ్బు నయం కావాలి అంటే సుమారు 5 లక్షల నుంచి 6 లక్షల వరకు ఖర్చు అవుతుందని దయచేసి దాతలు ఎవరైనా ఉంటే ఆర్థిక సహాయం అందించవలసిందిగా ఆమె తెలియజేశారు భర్త గత పది సంవత్సరాల క్రితం చనిపోవడంతో ఆర్థిక స్తోమత లేక వైద్యం చేయించుకునే స్తోమత లేకపోవడంతో ఆమె దాతలను సహాయం కోరుతుంది ఆమె ఫోన్ పే నెంబర్ 79810 36319 ఈ నెంబర్కు పెద్ద మనసుతో సహాయం అందజేయవలసిందిగా ఆమె కోరారు.

# అన్నం సేవా ఫౌండేషన్‌లో అన్నదానం



**ఖమ్మం, మార్చి 28 (మనం న్యూస్)** : అనాధ శరణాలయం అన్నం సేవా ఫౌండేషన్ లో మంగళవారం స్వర్గీయ కీర్తిశేషులు శ్రీ శిరం వినాయక హనుమంతరావు ( గణేష్ ) జ్ఞాపకార్థం 5వ రోజు సందర్బంగా వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆశ్రమంలో ఉండే 250 మందికి కుటుంబ సభ్యులు అన్నదాన వితరణ చేశారు . ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు భార్య కమల కుమారి , కుమారులు శిరం వీరభద్ర , వెంకట నరసింహ గుప్త , లక్ష్మీనరసింహ కృష్ణ ప్రసాద్ గుప్తా మరియు అన్నం సేవా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ అన్నం శ్రీనివాసరావు , ప్రముఖ సామాజికవేత్త డా.కడవెండి వేణుగోపాల్ , అమరేశ్వర రావు , కేశవపట్నం శ్రీనివాసరావు , గడ్డం శ్రీనివాసరావు , ప్రవీణ్ లు పాల్గొన్నారు .

## గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు



**కల్లూరు, మార్చి 28 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మంగా తలపెట్టిన గర్భిణీ, బాలింతలకు పోషక విలువలను ఆదిలోనే అందించి పుట్టబోయే బిడ్డకు మంచి పోషకాలతో కూడిన బలమైన ఆహారం అందిస్తే ఆరోగ్యంగా ఉంటారని కల్లూరు సిడిపిఓ కృష్ణకుమారి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కప్పల బంధం గ్రామపంచాయతీలో అంగన్వాడీ కేంద్రాలలోని సామూహిక శ్రీమంతాలను సూపర్వైజర్ భవాని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తల్లిపాలు ఎంతో బలమైనవని, పోషక విలువలు, ఆహార పదార్థాలు తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వెన్నవల్లి గ్రామపంచాయతీలో సూపర్వైజర్ సుజాత ఆధ్వర్యంలో వెన్నవల్లి అంగన్వాడి కేంద్రాలలో సామూహిక శ్రీమంతాలను, అక్షరాభ్యాస కార్యక్రమాన్ని సర్పంచ్ శ్రీమన్నారాయణ సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కప్పలబంధం సర్పంచ్ నందిగామ ప్రసాద్, పంచాయతీ సెక్రెటరీ నవీన్ రెడ్డి, గర్భిణీలు ,బాలింతలు, పిల్లల తల్లిదండ్రులు, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, ఆశ వర్కర్లు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పత్తి మార్కెట్‌లో వాటర్ కూలర్ ప్రారంభం



**ఖమ్మం, మార్చి 28 (మనం న్యూస్) :** వేసవి కాలం మొదలయినందున మార్కెట్ యార్డులందు రైతులు, కార్మికులు, ఇతర మార్కెట్ వినియోగదారులకు చల్లటి త్రాగునీరు అందించుటకుగాను పత్తి మార్కెట్ నందు ఏర్పాటు చేసిన వాటర్ కూలర్ ను వ్యవసాయ మార్కెట్ కమిటీ, ఖమ్మం ఛైర్ పర్సన్ దోరేపల్లి శ్వేత మంగళవారం ఉదయం ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో ఉన్నత శ్రేణి కార్యదర్శి ఆర్. మల్లేశం , వైస్ ఛైర్మన్ షేక్ అఫ్జల్ , గ్రేడ్ 2 కార్యదర్శి బి.బజారు, సహాయ కార్యదర్శులు, పత్తి ఖరీదుదారులు మన్నెం కృష్ణ , చుంచు పాండురంగారావు , బవిరిశెట్టి రమేష్ , దిగుమతి శాఖ అధ్యక్షులు దిరిశాల వెంకటేశ్వర్లు ఇతర సిబ్బంది, రైతులు, కార్మికులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం



**ఖమ్మం టౌన్, మార్చి 28 (మనం న్యూస్) :** నగరంలోని 16వ డివిజన్ ధం సలాపురం కొత్త కాలని లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషక అభియాన్‌లో భాగంగా పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 16 డివిజన్ లోని కొత్తూరు, అగ్రహారం., దంసలాపురం అంగన్ వాడి సెంటర్స్ పరిధిలోని గర్భిణులకు శ్రీమంతం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డివిజన్ కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు ప్రతి ఒక్క గర్భిణికి తన సొంత కర్చులతో చీరె సారే గాజులు పంపిణీ చేసి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రం లోని పేద మధ్య తరగతి కుటుంబాల మహిళ అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు చేపట్టిందన్నారు. వారి ఆరోగ్యానికి అభివృద్ధికి పోషక అభియాన్ కార్యక్రమం దోహద పడుతుందన్నారు. గర్భిణీలు నాణ్యమైన పోషక విలువలు గల ఆహారాన్ని తీసుకుని ఆరోగ్యకరమైన భవిష్యత్ తరాలకు కారకు కు అవ్వాలన్నారు. సూపర్ వైజర్ పుష్పలత మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ఆశ వర్కర్స్ పర్య వేక్షణలో నిరంతరం ప్రభుత్వ వైద్యాధికారులకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పి బి.జ్యోతి, ఆశాలు కె.లక్ష్మి, ఏడబ్ల్యూటిఎస్ లు ఉమా జగదేశ్వరీ ,జ్యోతి సరోజినీ, కెఎంసి శానిటరీ సూపర్ వైజర్ గుమ్మడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మధిరలో ' సైబర్ తీవ్స్' షార్ట్ ఫిల్మ్ విడుదల



**మధిర, మార్చి 28 (మనం న్యూస్):** మధిర యువ నటుడు ప్రవీణ్ చిన్నా ప్రధాన పాత్ర లో నటించిన సైబర్ తీవ్స్ షార్ట్ ఫిల్మ్ ను మధిర సి. ఐ తెలుగు అబ్బాయి చిన్నా యూట్యూబ్ ఛానల్ లో విడుదల చేశారు. సి ఐ మాట్లాడుతూ సైబర్ నేరాల గురించి మంచి సందేశాన్ని అందించినందుకు నటుడు ప్రవీణ్ చిన్నా ని అభినందించారు , ఈ చిత్రం లో తేజస్వి, భాస్కర్ తదితరులు నటించగా కెమెరామెన్ వెంకట ప్రవీణ్, దర్శకత్వం అశోక్ కుమార్ అందించారు , ఈ కార్యక్రమం లో మధిర యువ దర్శకుడు ఎ.ఆర్.సమీర్, ఆర్ కే ఫౌండేషన్ చైర్మన్ దోర్నాల రామకృష్ణ , స్టార్ స్టూడియో మీరా తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంకల్ప సత్యాగ్రహ దీక్ష



**సత్తుపల్లి, మార్చి 28 (మనం న్యూస్) :** సత్తుపల్లి పట్టణంలోని భారత రాజ్యాంగనిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద పట్టణ అధ్యక్షుడు కొత్రపాటి సాల్మన్ రాజ్ అధ్యక్షతన నిర్వహించిన ఎఐసిసి సభ్యులు, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు సంభానీ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మంగళవారం సంకల్ప సత్యాగ్రహ దీక్ష నిర్వహించారు, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడారు, అనంతరం మాజీ మంత్రివర్యులు సంభాని చంద్రశేఖర్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ మీద వచ్చిన తీర్పుపై హైకోర్ట్ లో అప్పీల్ చేసుకొనేందుకు నెలరోజులు గడువు ఇచ్చినా కూడా న్యాయవ్యవస్థ ఆదేశాలు గౌరవించకుండా నేడు చట్టవిరుద్ధంగా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ బీజేపీ తీసుకొన్న నిర్ణయాన్ని తప్పుబట్టారు. రాహుల్ గాంధీపై ఎన్ని కుట్రలు చేసినా.. ప్రజలు అందరూ ఆయనకు అండగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ నాయకులు కొత్తా సీతారాములు, పిసిసి సభ్యులు బైరెడ్డి మనోహర్ రెడ్డి, రాష్ట్ర జడ్పిటిసి సంఘం అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్, సత్తుపల్లి మండల అధ్యక్షులు, శివ వేణు, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కాలం కృష్ణ, గొల్ల అప్పారావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, స్టేట్ యసి కన్వీనర్ కొండూరు కిరణ్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సోమిరెడ్డి, అప్పారావు, వేంసూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, పెనుబల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు చెలికాని రాజబాబు, నియోజకవర్గ ఖీఖీ సెల్ అధ్యక్షులు హలావత్ వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట రాజేష్, , మహిళా కాంగ్రెస్ కృష్ణ కుమారి, కుమారి, దొంతు సరోజినీ, రాయల కోటేశ్వరావు బండి గోపాల్ రెడ్డి, ఒగ్గు భూపతిరెడ్డి, రంగు ఆదినారాయణ, అబ్బులు దేవుళ్ళ పెద్దిరాజు, హరి ప్రసాద్ రెడ్డి, గుంటూరు శివ శంకర్ రావు, వేల్పుల ప్రసాదు, ఇతర అనుబంధ కమిటి నాయకులు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు....

## కూలీలను తీసుకుని వస్తున్న ట్రాక్టర్ బోల్తా

**- తప్పినపెను ప్రమాదం - 6గురికి తీవ్ర గాయాలు**

**- భాధితులకు పలువురి పరామర్శ**





**కారేపల్లి రూరల్, మార్చి 28 (మనం న్యూస్) :** మిర్చి కొయడానిక వెళ్ళిన కూలిల ట్రాక్టర్ బొల్తా పడిన సంఘటన మంగళవారం మండల పరిధిలోని భాగ్యనగర్‌తండాలో చోటు చేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు స్థానికులు తెలిపిన ప్రకారం ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని భాగ్యనగర్ తండాకు చెందిన జర్పుల నరేష్ మిర్చి పంటవేశాడు. మిరపకాయలు కోసేందుకు కూలీలను తన ట్రాక్టర్‌లొ తీసుకుని వస్తుంటాడు. ఈక్రమంలొ మంగళవారం మధ్యాహ్నం మిర్చికోయడానికి వెళ్ళిన కూలీలను నరేష్ ట్రాక్టర్‌లొ ఎక్కించుకుని పోలంపల్లి చెరువుకట్టపై వస్తున్న క్రమంలొ రోడ్డు ఎగుడుదిగుడు ఉండటంతొ అదుపు తప్పి ట్రాక్టర్ ట్రక్కు బొల్తాపడింది. సుమారు 30 మంది కూలీలు ఉండగా భూక్యా వినోద, తేజావత్ లలిత, భూక్యా జ్యోతి, భూక్యా విజయ, గుగులోత్ వినోద, భూక్యా సరోజ, ఆళోత్ గోపిలకు తీవ్ర గాయాలైయ్యాయ. క్షతగాత్రులను హుటాహుటిన ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా, తీవ్రంగా గాయపడిన వారిని మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కాగా సంఘట జరిగిన విషయాన్ని తెలుసుకుని టిపిసిసి సభ్యులు ధారావత్ భద్రునాయక్, తారాచంద్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, ఎంపిటిసి ఆళోత్ ఈశ్వరీ నందరాజ్ ఇల్లందు వైద్యశాలకు తరలి వెళ్ళి భాధుతులను పరామర్శించారు.



## క్రికెట్ పోటీలతో వ్యక్తిగత సామర్థ్యం వెలుగులోకి వస్తుంది...

**- డిసిఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల**

**పాల్వంచ రూరల్, మార్చి 28 (మనం న్యూస్) :** అంతర్జాతీయ క్రీడా క్రికెట్ పోటీలతో క్రీడాకారుని వ్యక్తిగత సామర్థ్యం వెలుగులోకి వస్తుందని డిసిఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.పాల్వంచ మండలం పరిధిలోని నాగారం గ్రామంలో నాగారం ప్రీమియర్ లీగ్ జిల్లా స్థాయి క్రికెట్ ఓపెన్ టోర్నీ నిర్వహించనున్నారు.మంగళవారం మొదటి రోజు క్రికెట్ టోర్నమెంట్ ను పాల్వంచ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు,జడ్పిటిసి సభ్యులు బరపటి వాసుదేవరావుతో కలిసి కొత్వాల ప్రారంభించారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ క్రీడలతో మానసికోల్లాసం, దేహదారుఢ్యాలు పెంపొందుతాయన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడలపై మక్కువ చూపాలని అన్నారు. నాగారం ఉపసర్పంచ్ చందు మాట్లాడుతూ ఈ టోర్నమెంట్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా 50 వేలు,రెండవ బహుమతి 25 వేలు మూడవ బహుమతి 13 వేలు,ఇవ్వనున్నట్లు ఉపసర్పంచ్ చందు అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్ఐ శ్రీనివాస్, బిఆర్ ఎస్ రూరల్ అధ్యక్షులు మల్లెల శ్రీరామ్మూర్తి,క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు తోకల రామలింగం( చందు), తాళ్లూరి కోమల్ కుమార్,కాటారపు వెంకటేశ్వర్లు(బాబు),కేసుపాక రవి,గ్రామ నాయకులు కాటారపు బ్రహ్మం,కాటారపు లక్ష్మీనారాయణ,సొసైటీ డైరెక్టర్ చౌగాని పాపారావు,చందూ నాయక్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయస్థాయి పోటీ పరీక్షలలో శ్రీ చైతన్య ప్రభంజనం

**మధిర, మార్చి 28 (మనం న్యూస్):** మధిర పట్టణంలో శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు మంగళవారం ప్రకటించిన జాతీయస్థాయి పోటీ పరీక్ష అయినటువంటి ఐ ఎన్ టి ఎస్ ఓ ఫైనల్ లెవెల్ నందు జాతీయస్థాయి 3,4 మరియు 5 ర్యాంకులతో పాటు 33 కాన్సోలేషన్ ప్రైజ్ మరియు గోల్ మెడల్, 17 గోల్ మెడల్, 60 ప్రశంసా పత్రాలు మొత్తంగా 115 మంది విద్యార్థులు బహుమతులు సాధించారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థుల అభినందన సభలో ప్రిన్సిపల్ శ్రీమతి ఆకెళ్ళ భారతి మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థులను సైతం ఇటువంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తున్న శ్రీ చైతన్య కరుక్యులం గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్స్ మల్లెంపాటి శ్రీధర్, శ్రీవిద్య ఏజీఎం చేతన్ ఆర్ ఐ జయప్రకాష్ , జోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్ కృష్ణారావు, డీన్ నరేష్, ఒలంపియాడ్ ఎగ్జామ్స్ ఇంచార్జ్ తిరుపతిరావు , ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పరిమళించిన మానవత్వం

## – చిన్నారికి ఎస్సై చేయూత




**కారేపల్లి, మార్చి 28 (మనం న్యూస్) :** కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు మంగళవారం కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో నెలల చిన్నారికి పోషకాహార ప్యాకెట్లను అందచేసి తన మానవత్వాన్ని మరోక సారి చాటుకున్నారు. మండల పరిధిలోని పేరుపల్లికి చెందిన ఏనుగు నవ్య, సతీష్‌లకు వేదశ్రీ అనే పాప జన్మించింది. పాప జన్మించిన సుమారు 45 రోజులలోపు పాప తల్లి ఏనుగు నవ్య మృతి చెందింది. ఈక్రమంలో ఇటీవల పేరుపల్లిలో జరిగిన బిఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఈవిషయాన్ని చిన్నారి నాయనమ్మ గురవమ్మ వేదశ్రీ పోషణ భారంగా మారిందని ఎస్సై రామారావుకు తెలిపింది. చలించిపోయిన ఎస్సై సుమారు 5వేల రూపాయలకు పైగా విలువైన చిన్నపిల్లలకు ఉపయోగించే పౌష్టికాహార ప్యాకెట్లను గురవమ్మ, రాంబబు దంపతులకు అందచేశారు. ఎస్సై మానవతా హృదయాన్ని మండల ప్రజలు సామాజిక మాధ్యమాల సాక్షిగా అభినందిస్తున్నారు. ఈకార్యక్రమంలో కారేపల్లి రూరల్ సిఐ వెంకటేశ్వర్లు, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాస్‌రావు, సర్పంచ్ అజ్మీరా నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ బుడిగ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వాలీబాల్ కిట్ అందించిన పరికపల్లి..



**కొణిజర్ల, మార్చి 28 (మనం న్యూస్):** కొణిజర్ల మండలం, పెద్దమనగాల గ్రామానికి చెందిన మదర్ తెరిసా యూత్ సభ్యులకు మంగళవారం పొంగులేటి సైన్యం నాయకులు, సర్పంచ్ పరికిపల్లి శ్రీనివాసరావు వాలీబాల్ కిట్ ను ఉచితంగా అందించినారు.ఈ సందర్భంగా సర్పంచ్ పరికపల్లి మాట్లాడుతూ యువత మంచి మార్గంలో నడవాలని ఆటలతో మానసిక ఉల్లాసంతోపాటు మంచి ఆరోగ్యాన్ని సొంత చేసుకోవచ్చని చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని యువత రాజకీయాల్లోకి రావాలని కొరినారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధ్యక్షుడు పిట్టల వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు తలారి చందు, తలారి గోపయ్య,డేగల కిరణ్, బైరం అశోక్,పాల్గొన్నారు.

# జన చైతన్య యాత్ర ముగింపు సభను జయప్రదం చేయాలిః డివైఎఫ్ఐ




**మధిర,మార్చి 28 (మనం న్యూస్):** మధిర మండలం దెండుకూరు గ్రామంలో వివిధ ప్రజా సంఘాల సమావేశా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వూట్ల శంకర్ రావు అధ్యక్షతన జరగింది.ఈ సమావేశంలో మద్దాల ప్రభాకర్ మాట్లాడుతూ సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మూడు బృందాలుగా ఈనెల 17 నుండి కొనసాగుతున్న జన చైతన్య యాత్ర 29న హైదరాబాద్ లో ఇందిరాపార్క్ లో భారీ బహిరంగ సభ తో ముగుస్తుందని, ఈ సభకు పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ ప్రకాష్ కరత్ హాజరవుతున్నారని అన్నారు. జన చైతన్య యాత్ర కు ప్రజలు బ్రహ్మరథం పట్టారని, పోరాటాల పురిటిగడ్డ తెలంగాణలో మతోన్మాద రాజకీయాలకు చోటు లేదని వివిధ పోరాట, లౌకిక పార్టీలు వివిధ ప్రజా సంఘాలు సంఘీభావంతో మద్దతు తెలిపాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అల్లూరి నాగేశ్వరరావు, డివైఎఫ్ఐ నాయకులు మధు, గోపి లక్ష్మణ్ ఉదయ్ కిరణ్, ఆనంద్ ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వాహనాలు సీజ్



**ములకలపల్లి, మార్చి 28 (మనం న్యూస్) :** మండల పరిధిలోని గుర్రాల కుంట సమీపంలోని మొర్రేడు వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 11 వాహనాలను సోమవారం పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ..సోమవారం రాత్రి మొర్రేడు వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 10 ట్రాక్టర్లు, ఒక లారీని పట్టుకొని పోలీస్ స్టేషన్ కి తరలించారు.అనంతరం కేసు నమోదు చేసి సీజ్ చేసినట్లు తెలిపారు.

# శ్రీరామ నవమి ఏర్పాట్లు పనులపై కలెక్టర్ సంతృప్తి

## – తలంబ్రాల పంపిణీకి 70 కౌంటర్లు

## – ప్రతి భక్తుడు సంతోషంతో స్వామివారి కల్యాణం తిలకించాలి



**భద్రాచలం, మార్చి 28 (మనం న్యూస్) :** శ్రీరామనవమి, మహాపట్టాభిషేకం వేడుకలు రంగ రంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. మంగళవారం స్వామివారి వేడుకలు జరగనున్న మిథిలా స్టేడియంలో ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణ వేడుకలు వీక్షణకు 26 సెక్టార్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ప్రతి సెక్టార్లు భక్తులకు సౌకర్యాలు కల్పనకు ప్రత్యేక అధికారులను నియమించామని చెప్పారు. ప్రతి సెక్టార్ లో భక్తులకు మజ్జిగ, మంచినీరు, బిస్కెట్ ప్యాకెట్లు అందజేయనున్నట్లు చెప్పారు.భక్తులు కల్యాణ వేడుకలు వీక్షించడానికి వీలుగా ప్రతి సెక్టార్లో ఎల్ఈడి టీవీలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. భక్తులు ఒక సెక్టార్ నుండి మరొక సెక్టార్ కు వెళ్లకుండా పటిష్ట పర్యవేక్షణ చేయాలని సెక్టారు అధికారుకు సూచించారు. కల్యాణ వేడుకలు కమనీయంగా వీక్షించుటకు కాను ప్రత్యేక అధికారుల విధులు ఎంత ప్రత్యేకమైనవని తెలిపారు.మహోత్సవాలకు వచ్చే భక్తులు మన అధితులని,వాళ్ళకు ఎలాంటి అసౌకర్యం చూడాల్సిన బాధ్యత మనందరిపైందని చెప్పారు. అందరి సమిష్టి కృషితో వేడుకలను విజయవంతం చేయాలని ఆయన సూచించారు. తలంబ్రాలకు ఎంతో ప్రత్యేకత ఉన్నందున, ప్రతి భక్తులకు తలంబ్రాలు అందించేందుకు 70 కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సెక్టార్ లో ఎలాంటి అగ్ని ప్రమాదాలు జరుగకుండా అగ్నిమాపక వహనాలతో పాటు ఫైర్‌ఎస్టింగ్విష్ లను అందుబాటులో ఉంచుతున్నట్లు చెప్పారు. ఏదేని అగ్నిప్రమాదం జరిగితే తీసుకోవాల్సిన తక్షణ చర్యలపై మాక్ డ్రిల్ నిర్వహించి సిబ్బందికి, సెక్టార్ అధికారులకు అవగాహన కల్పించారు. ప్రతి సెంటర్లో నాలుగు ఫైర్ ఎస్టింగ్విష్ లను నలుమూలలా అందుబాటులో ఉంచాలని చెప్పారు. అత్యవసర వైద్య సేవలకు అంబులెన్స్ లను కళ్యాణ మండపంలో అందుబాటులో ఉంచాలని చెప్పారు. మిథిలా స్టేడియంలో ఏర్పాటు చేసిన అత్యవసర వైద్య కేంద్రాన్ని పరిశీలించారు. అత్యవసర మందులను, ఓఆర్ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. సిపిఆర్ సేవలు అందించుటకు సిబ్బందిని అందుబాటులో ఉంచాలని చెప్పారు. భక్తులకు 3 లక్షల మంచినీరు ప్యాకెట్లు, లక్ష మజ్జిగ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచినట్లు చెప్పారు. స్వామి వారు కళ్యాణ మండపానికి వచ్చే సమయంలో భక్తుల రద్దీ లేకుండా పటిష్ట భారికేడింగ్ ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. అన్ని శాఖల అధికారులు సమిష్టి కృషితో ఉత్సవాలను దిగ్విజయంగా నిర్వహించాలని ఆయన సూచించారు. భక్తులు వ్యర్థాలను ఏర్పాటు చేసిన డస్ట్ బిన్లలో మాత్రమే వేయాలని చెప్పారు. స్వచ్ఛ శ్రీరామనవమి వేడుకలు నిర్వహణకు ప్రతి ఒక్కరు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ డాక్టర్ వినీత్, దేవస్థానం ఈఓ రమాదేవి, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఉమ్మనేని సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వెన్నుపూస సర్జరీ



**బోనకల్, మార్చి 28 (మనం న్యూస్) :** మండలంలో గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన ఎస్.కె మౌలాలి అలియాస్( వెంకయ్యకు) అతను వెన్నుపూస దెబ్బ తినడం వల్ల రెండు కాళ్లు పనిచేయకపోవడంతో వారి కుటుంబం ఆర్థికంగా చాలా ఇబ్బందులకు గురవుతున్న సమయంలో ఉమ్మనేని లక్ష్మీనారాయణ వెంకట్రావుల సేవ ఫౌండేషన్ ఫౌండర్ మరియు సత్యసాయి ధ్యాన మండలి ఖమ్మం శాఖ సెక్రెటరీ దామా స్వరూప కి సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఉమ్మనేని రవి కళ్యాణపు బుచ్చయ్య వల్లంకొండ సురేష్ కలిసి విషయం తెలియజేయగా వెంటనే స్పందించి ఖమ్మం మమత హాస్పిటల్ లో నెల రోజులపాటు వైద్యం చేపించేందుకు హాస్పటల్ కు తీసుకెళ్లడం జరిగింది ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న సమయంలో సిపిఎం గ్రామ శాఖ మరియు ఉమ్మనేని ఫౌండేషన్ సేవ ద్వారా కొంత ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా మంగళవారం మమత హాస్పిటల్ నుంచి డిశ్చార్జిఐ మౌలాలి తిరిగి ఇంటికి వెళ్తున్న సందర్భంగా సత్యసాయి ధాన్య మండలి శాఖ సెక్రెటరీ సభ్యులతో కలిసి నిత్యవసర సరుకులు అందచేయడం జరిగింది ఈ సందర్భంగా మౌలాలి ఆలియాస్ వెంకయ్య మాట్లాడుతూ నాకు ఇంత సహకారం అందించిన ఉమ్మినేని సేవ ఫౌండేషన్ ఫౌండర్ సత్యసాయి ధాన్య మండల శాఖ సెక్రెటరీ దామా స్వరూప వారి సభ్యులు మరియు సిపిఎం పార్టీ గ్రామ శాఖ వారికి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ గ్రామ కమిటీ సభ్యులు సేవా ఫౌండేషన్ ఫౌండర్ మరియు సత్యసాయి ధ్యాన మండలి ఖమ్మం శాఖ సెక్రెటరీ దామా స్వరూప మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం నియోజకవర్గంలో పొంగులేటి పర్యటన



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 28 (మనం ప్రతినిధి) :** ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి కొత్తగూడెం నియోజకవర్గంలో మంగళవారం పర్యటించారు పర్యటనలో భాగంగా చుంచుపల్లి, కొత్తగూడెం మున్సిపాలిటీ లోని గ్రామాలను సందర్శించారు. చుంచుపల్లి మండలంలోని రాంపురము, అంబేద్కర్ నగర్ కాలనీ, పెనగడప, శ్రీనగర్ కాలనీ, మూలగూడెం, వనమానగర్, చంద్రుకుంట, గౌతంపూర్, రుద్రంపూర్, 4 ఇన్ క్లైన్ గ్రామాలు, కొత్తగూడెం మున్సిపాలిటీలోని రామవరం ప్రాంతాల్లో పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో ఇటీవల మృతిచెందిన పలువురు వ్యక్తుల కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. వివిధ ప్రమాదాల్లో గాయపడిన పలువురిని పరామర్శించారు. అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతున్న పలువురి పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆర్థికసాయాలను కూడా అందజేశారు. ఆయా ప్రాంతాల్లోని పలు దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. పలు శుభ కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట డీసీసీబీ డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య, ఊకంటి గోపాలరావు, తూము చౌదరి, ఆళ్ళ మురళి తదితరులు ఉన్నారు.

# శ్రీరామ్ ఫైనాన్స్ భీమా పథకం ద్వారా లబ్ధిదారుని నామినీకి డబ్బులు అందించిన మేనేజర్

**మధిర, మార్చి 28 (మనం న్యూస్) :** శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ మధిర బ్రాంచ్ యందు వేమిరెడ్డి తిరుపతిరెడ్డి అనే వ్యక్తి తన ఆర్థిక అవసరాల నిమిత్తం తన బంగారాన్ని తాకట్టు పెట్టి 25,000/- రూపాయలు రుణం పొందినారు కాగా శ్రీరామ్ ఫైనాన్స్ వారు రుణముతో పాటు ఇన్స్యూరెన్స్ ని కూడా అందించడం వలన తిరుపతి రెడ్డి అనారోగ్యంతో మరణించిన పిదప ఇన్స్యూరెన్స్ పథకం కింద లోన్ మొత్తాన్ని మాఫీ చేసి నామిని అయిన కస్టమర్ భార్య కి గోల్ మొత్తాన్ని అందిస్తూ శ్రీరామ్ ఫైనాన్స్ యందు గోల్ లోన్ పొంది ఈ బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోగలరని మేనేజర్ కిషోర్ తెలిపారు.



# దొంతి కుంట అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ పక్వడా కార్యక్రమం

**అశ్వారావుపేట, మార్చి 28 (మనం న్యూస్)** :మండలంలో దొంతికుంట, అంగన్వాడీ కేంద్రంలో పోషన్ పక్వడా,( పోషణా పక్షం) కార్యక్రమం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. దీనిలో భాగంగా దొంతికుంట అంగన్వాడీ సెంటర్ లో పిల్లల తల్లిదండ్రులకు చిరుదాన్యాల మీద అవగాహన కలిపించడం, మిల్లెట్స్ వంటల్లో రాగి జావ తయారు చేసి చూపించడం జరిగింది. గర్భిణీలకు చిన్నపిల్లలకు పోషక ఆహారం అందిచడం పోషక ఆహారం పై అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సీడీపీఓ రోజారాణి, సబ్ సెంటర్ వైద్యులు జయసింధూ, అంగన్వాడీ సూపర్వైజర్ విజయలక్ష్మి, సౌజన్య, పద్మ, వరలక్ష్మి, అంగన్వాడీ టీచర్స్ నాగేశ్వరమ్మ, సరస్వతి పాల్గొన్నారు.



# షేక్ మైబూబికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందచేత

**బోనకల్, మార్చి 28 (మనం న్యూస్) :** మండలంలో గోవిందా పురం ఎల్ గ్రామానికి చెందిన షేక్ మై బూబి కి లింగాల కమల్ రాజు సిఫారసు మేరకు మంగళవారం సీఎం రిలీఫ్ ఫండ్ 40 వేల రూపాయలు ల చెక్కును బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ముత్తారపు వెంకటి చేతులు మీదుగా ఆమెకు చెక్కును అందచేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు ముత్తారపు వెంకటి రైతు సమన్వయ సమితి గ్రామ కో ఆర్డినేటర్ ఎన్నిగళ్ళ మురళి బీఆర్ఎస్ బోనకల్లు మండల సీనియర్ నాయకులు కళ్యాణపు నాగేశ్వరరావు తమ్మారపు బ్రహ్మయ్య మాజీ గ్రామ సర్పంచ్ కళ్యాణపు వెంకటేశ్వరరావు బండి శ్రీను తదితరులు పాల్గొని చెక్కును అందజేశారు



# వెన్నవల్లిలో సర్పంచ్ అధ్వర్యంలో సామూహిక సీమంతాలు

**కల్లూరు టౌన్, మార్చి 28 (మనం న్యూస్):** చంద్రుపట్ల సెక్టార్ పరిధి నందు వెన్నవల్లి గ్రామపంచాయతీ నందు మంగళ వారం సర్పంచ్ కొండపల్లి శ్రీమన్నారాయణ అధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ రత్న పాల్గొన్నారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిరుధాన్యాల గురించి అక్కడ మహిళలకు అవగాహన కల్పించారు . వెన్నవల్లి అంగన్వాడి కేంద్రంలో సామూహిక శ్రీమంతాలు , అన్నప్రాసనలు, అక్షరాభ్యాసాలు నిర్వహించడం జరిగినది . సర్పంచ్ శ్రీమన్నారాయణ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల ద్వారా వచ్చే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ కార్యక్రమాల ద్వారా మహిళలకు పిల్లలకు ఎలాంటి ఆహారం తీసుకోవాలి అనే అవగాహన అవసరం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ రత్న సర్పంచ్ శ్రీమన్నారాయణ సెక్టార్ సూపర్వైజర్ సుజాత స్కూల్ టీచర్స్ హథిరాం పుల్లయ్య అంగన్వాడీ టీచర్స్ కమల కుమారి ఝాన్సీ లక్ష్మి ఆయాలు తల్లులు హాజరయ్యారు.



# రాహుల్ గాంధీపై అనర్హత వేటు అప్రజా స్వామీకం

## – పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సంకల్ప సత్యాగ్రహ దీక్ష
## – మద్దతు తెలిపిన సిపిఐ, టిడిపి, వైఎస్ఆర్‌టీపీ, తుడుం దెబ్బ నాయకులు

**మణుగూరు, మార్చి 28 (మనం న్యూస్)** : టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపుమేరకు డిసిసి అధ్యక్షులు పొదెం వీరయ్య ఆదేశాల మేరకు పినపాక నియోజకవర్గ కేంద్రమైన మణుగూరు మండల కేంద్రంలో మండల అధ్యక్షులు పీరీనాకి నవీన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ లోక్ సభ సభ్యత్వం రద్దును వ్యతిరేకిస్తూ సంకల్ప సత్యాగ్రహ దీక్షను చేపట్టిన టిపిసిసి సభ్యులు డాక్టర్.చందా సంతోష్ కుమార్ మరియు పినపాక నియోజకవర్గ కోఆర్డినేటర్ కాటిబోయిన నాగేశ్వరరావు కాంగ్రెస్ నాయకులకు పూలమాలలు వేసి దీక్షను ప్రారంభించిన మాజీ జడ్పీ చైర్మన్, ఎక్స్ ఎమ్మెల్యే చందా లింగయ్య దొర ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ఐక్యత,ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర చేపట్టడంతో వచ్చిన ప్రజా ఆమోదాన్ని జీర్ణించుకోలేక వయనాడ్ పార్లమెంట్ సభ్యులుగా ఉన్న వారి సభ్యత్వాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం అనేది బిజెపి చేస్తున్న కుట్ర అని అన్నారు అదానీ కంపెనీల వ్యవహారాలపై జేపీసీ వేయాలని పార్లమెంట్ వేదికగా పోరాటం చేయడం ప్రధాని మోడీకి కంటి మీద కునుకులేకుండా చేస్తున్నాయి అన్నారు ఈ దేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు మోడీ నుండి ఈ దేశాన్ని రక్షించేందుకు రాహుల్ గాంధీ నిరంతరం కొట్లాడుతూనే ఉంటారన్నారు భారత్ జోడో యాత్రతో రాహుల్ గాంధీ ఇమేజ్ మరింత పెరిగినందుకు గాను,ప్రజా సమస్యలను ఎత్తిచూపుతూ,బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్నారు కావున రాహుల్ గాంధీ పై



వేసిన అనర్హత వేటు రాజ్యాంగాన్ని దుర్వినియోగపరచడమే అని వారు మండిపడ్డారు.రాహుల్ గాంధీ పార్లమెంట్ అనర్హత వేటు ను తిరిగి వెనుకకు తీసుకొని యెడల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు,పోరాటాలు చేస్తూనే ఉంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం సుధాకర్ రెడ్డి , సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి ,ఆవుల సర్వేశ్వరరావు ,కరకగూడెం మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ,పినపాక మండల అధ్యక్షులు గొడిషాల రామనాథం,అశ్వాపురం మండల అధ్యక్షులు ఓరుగంటి బీక్షమయ్య, బీ బ్లాక్ అధ్యక్షురాలు బర్ల నాగమణి గారు,కరకగూడెం మండల యువజన అధ్యక్షులు కునుసోత్ సాగర్ , నియోజకవర్గ మహిళా నాయకురాల్లు బోగినేని వరలక్ష్మి , గొంది రాధ ,నియోజకవర్గ నాయకులు,ఆయ మండలాల నాయకులు, కార్యకర్తలు అభిమానులు,సోషల్ మీడియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# సిసి రోడ్డుకి శంకుస్థాపన చేసిన జెడ్పి చైర్మన్ లింగాల కమలరాజు

**మధిర, మార్చి 28 (మనం న్యూస్):** మండల పరిధిలోని ఆత్కూర్ గ్రామంలో జె డ్ పి చైర్మన్ లింగాల కమలరాజు సహకారంతో వచ్చిన 15 లక్షల రూపాయల సిమెంట్ రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు .ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు , మధిర మండల యూత్ అధ్యక్షులు అబ్బూరి కోదండరామన్ , ఉప సర్పంచ్ కంభంపాటి చిట్టి బాబు , యం పి టి సి మీనుగు పాండురంగారావు , వార్డు సభ్యులు లాలూ , రమాదేవి , లక్ష్మి , పంచాయతీ కార్యదర్శి వేముల కిరణ్ కుమార్ , పాల్గొన్నారు.



# గవర్నర్‌ను కలువనున్న ఆదివాసీసేన, ఆదివాసి సంఘాలు బృందం

## – జిల్లా ఉపాధ్యక్షులు వజ్జా జ్యోతిబసు

**మణుగూరు, మార్చి 28 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసి ప్రాంతాల పట్ల, ఆదివాసులు ఎదుర్కొంటున్న సమస్యలపై చిత్తశుద్ధితో వ్యవహరించట్లేదని ఆదివాసీల యొక్క ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా అక్రమ పద్ధతులు 11 కులాలు కలపడం రాజ్యాంగ విరుద్ధమని ఆదివాసీ సేన జిల్లా ఉపాధ్యక్షులు వజ్జ జ్యోతి బసు అన్నారు. మంగళవారం నాడు మణుగూరు మండలం ఆదివాసీసేన విస్తృత సమావేశం నాగరాజు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వజ్జ జ్యోతిబాసు మాట్లాడుతూ నీళ్లు నిధులు నియామకాలు పేరుతో అధికారా లోకి వచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసుల యొక్క మనుగడును ప్రశ్నించే విధానము అవలంబిస్తుందని దీని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లుగా వారు తెలిపారు. రాష్ట్రంలో ఎస్టీలకు 10% రిజర్వేషన్ పేరుతో జీవో తీసుకొచ్చి గిరిజనులు కానీ కులాలను తెగలు లో కలిపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదో షెడ్యూల్ ప్రాంతాల యొక్క చట్టాలు నిర్వీర్యం చేస్తూ ప్రభుత్వ, ప్రైవేటు పరిశ్రమలు ఏర్పాటు చేసి ఆదివాసులు అభివృద్ధికి, ఉపాధికి మొండి చేయి చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి,కేటీపీఎస్,బిపిఎల్, నవభారత్, బి టి పి ఎస్, తెలంగాణ జెన్కో, టూరిజం, ఇసుక సొసైటీలు తదితర పరిశ్రమల్లో ఎంతమందికి ఉపాధి కల్పించారో తెలంగాణ ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గోదావరి నదిపై కట్టిన ప్రాజెక్టులు, ఆనకట్టలు, బ్యారేజీల ద్వారా ఎన్ని గిరిజన గ్రామాలకు త్రాగునీరు సాగునీరు ఇచ్చారు చెప్పాలి ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. గోదావరి నదిపై అక్రమంగా నిర్మిస్తున్న బహుళార్థకసాధక సీతమ్మ సాగర్ ప్రాజెక్టుకు ఎటువంటి పరిహారం నిర్వాసితులకు ఇవ్వలేదని, పర్యావరణ అనుమతులు లేవని ఇట్టి విషయంలో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ పలు సందర్భాల్లో ఫిర్యాదులు చేయగా రాష్ట్ర ప్రభుత్వం పైన మొట్టికాయలు వేస్తూ స్టే ఇచ్చిందని తెలిపారు. ప్రశ్నించే గొంతుకలని తెలంగాణ ప్రభుత్వం అరెస్టులు చేయడం ద్వారా



ప్రజల్ని భయభ్రాంతులను గురిచేస్తుందని ఈ చర్యలను ప్రజాస్వామిక వాదులు హర్షించరని తెలిపారు. జీవో నెంబర్.3 రద్దయినప్పటికీ, నేటి వరకు ఎలాంటి ఆదివాసులు ఉద్యోగాల కోసం కోసం కొత్త జీవోలు తీసుకురాలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గిరిజనేతరుల వలసలు అడ్డుకోలేని ప్రభుత్వం గిరిజన చట్టాలు రద్దు చేయాలని ఏజెన్సీలోని గిరిజనేతరులతో ప్రదర్శన నిర్వహిస్తూ కోర్టులో పరోక్షంగా కేసులు తెలంగాణ ప్రభుత్వం వేయిస్తుందని విమర్శించారు. లేకపోతే లీగల్ ఎయిడ్ నిధులు కూడా ఐటీడీఏలకు మంజూరు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వాల్సిన తెలంగాణ ప్రభుత్వం ఆ చర్యలు నుండి తప్పుకుంటుందని ఫలితంగా సమాజంలో తీవ్రమైన వ్యతిరేకత ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఆదివాసులు ఎదుర్కొంటున్న మొత్తం సమస్యలను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళసై దృష్టికి శ్రీరామనవమికి విచ్చేస్తున్న సందర్భంగా వారికి ఆదివాసి సేన మరియు తెలంగాణ ఆదివాసి సంఘాలు రాష్ట్ర బృందం తరపున వినతి పత్రాలు అందిస్తామని జిల్లా ఉపాధ్యక్షులు వజ్జ జ్యోతిబసు తెలిపారు. పరిష్కరించకపోతే భవిష్యత్తులో జరిగే పరిణామాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత వహించాల్సి ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. సమావేశంలోఆదివాసీ సంఘాల నాయకులు జిల్లా మరియు మండల నాయకులు గనిబోయిన ముత్తయ్య పుణ్యం నాగరాజు బండారి కృష్ణ గనిబోయిన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వం రద్దు అప్రజాస్వామికం

## – మధిర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష



**మధిర, మార్చి 28 (మనం న్యూస్):** ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే టిపిసిసి అధ్యక్షుడు యనముల రేవంత్ రెడ్డి, శాసనసభాపక్ష నేత మల్లు భట్టి విక్రమార్క పిలుపుమేరకు మధిర నియోజకవర్గస్థాయి సంకల్ప దీక్ష నిర్వహించటం జరిగింది. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ నోటీస్ ఇవ్వటం అప్రజాస్వామికమని మండల నాయకులు అన్నారు. రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయటాన్ని నిరసిస్తూ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ ఆధ్వర్యంలో మధిర ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్,ఆర్వి కాంప్లెక్స్ దగ్గర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నిరసన దీక్ష నిర్వహించారు. ఈ దీక్షా శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి మండల నాయకులు పాల్గొని ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం రాజకీయాల్లో కక్షపూరిత వాతావరణాన్ని సృష్టిస్తుందని విమర్శించారు. రెండుసార్లు కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలకు చేసింది శూన్యంమని ఆరోపించారు. దేశంలో గ్యాస్, డీజిల్, పెట్రోల్, ధరలతో పాటు నిత్యావసర వస్తువుల ధరలను పెంచి సామాన్య మానవులపై కేంద్ర ప్రభుత్వం పెనుభారం మోపిందని విమర్శించారు. దేశం కోసం ప్రాణాలర్పించిన చరిత్ర ఉన్న గాంధీ కుటుంబంపై కక్షపూరితంగా ప్రధానమంత్రి మోడీ వ్యవహరించడం దిగుజారుడు రాజకీయాలకు నిదర్శనం అన్నారు. గాంధీ కుటుంబం కాంగ్రెస్ పార్టీ కోసం దేశం కోసం అనేక త్యాగాలు చేశారని కొనియాడారు. దేశంలో ప్రతిపక్షాల నాయకులపై సీబీఐ, ఈడీ దాడులు చేయటమే తమ పనిగా కేంద్రం ముందుకు సాగుతుందన్నారు. దాడులకు లొంగిన వారిని తమ పార్టీలో చేర్చుకొని కేసులను మాఫీ చేస్తున్న బీజేపీ, దాడులకు లొంగని వారిని జైలుకు పంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గడిచిన ఎనిమిది ఏళ్లలో సీబీఐ, ఈడీ నమోదు చేసిన కేసుల్లో 95 శాతం ప్రతిపక్షాలపై ఉన్నాయంటే దేశంలో ఎలాంటి పరిస్థితి నెలకొందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. గాంధీ కుటుంబం పై కక్ష పూర్వకంగా వ్యవహరిస్తున్న బీజేపీ పార్టీకి వచ్చే ఎన్నికల్లో దేశ ప్రజలే ఓటుతో తగిన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు బి బ్లాక్ అధ్యక్షుడు కందిమల్ల వీరబాబు, మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, మధిర పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అధ్యక్షుడు మిరియాల రమణ గుప్తా బోనకల్ మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు , ఎర్రుపాలెం మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి , చింతకాని మండలం అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు , ముదిగొండ మండల అధ్యక్షుడు కొమ్మినేని రమేష్,మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దారా బాలరాజు, సైదల్లిపురం సర్పంచ్ పులిబండ్ల చిట్టి బాబు, ఎస్టీ సేల్ మండల అధ్యక్షులు బాణావత్ వెంకట రమణ నాయక్, రొంపిమల్ల సర్పంచ్ మదార్ సాహెబ్ ,జిల్లా నాయకులు కన్నెపోయిన గోపి, కిసాన్ సేల్ అధ్యక్షులు కొప్పుల గోవిందారావు, మధిర నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు అదంకి రవికుమార్ మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు, ఆయిలూరి సత్యనారాయణ రెడ్డి, బోడెపుడి గోపి, కర్నాటి రామారావు, పారుపల్లి విజయ్ కుమార్, బద్రు నాయక్, బిట్ర ఉద్దండయ్య, కలకోట మాజీ సర్పంచ్ బందెలముత్తయ్య, ఆదూరి శ్రీనివాసరావు, మోదుగు బాబు, బండారి నరసింహారావు, ఆదిమూలం శ్రీనివాసరావు, నూర్ మొహమ్మద్, కోటా డేవిడ్ ,కాంగ్రెస్ పార్టీ అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# నాయకులు సమీష్టి కృషితో బీఆర్ఎస్ అభివృద్ధికి పాటుపడాలి..

## – ఎమ్మెల్యే రాములు నాయక్

## ఘనంగా బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం..



**కొణిజర్ల, మార్చి 28 (మనం న్యూస్ ):** వైరా నియోజకవర్గంలో కొణిజర్ల మండలంలోని మంగాపురం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వై చిరంజీవి ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పంచాయితీల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైరా శాసన సభ్యులు రాములు నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పంపిన సందేశాన్ని పార్టీ శ్రేణులకు చదివి వినిపించి గడపగడపకు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలు, చేరే విధంగా కార్యకర్తలు సమిష్టి కృషితో రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పంపిన సందేశం కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నింపింది. కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటామని , ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలలోకి విస్తృతమైన ప్రచారం నిర్వహించాలి, దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం అమలు వక్క తెలంగాణలో ప్రతి గడపకు కేసిఆర్ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు.ప్రజా ప్రతినిధులందరూ నిత్యం ప్రజల్లో ఉండాలన్నారు. మన భారాస ప్రభుత్వం చేసే మంచి పనులను ప్రజలకు వివరించాలి. గ్రామాల వారిగా మన ప్రభుత్వ పథకాలను లబ్ది పొందుతున్న లబ్ది దారులను గుర్తించి వారిని కలిసి వారికి వివరించాలి. పార్టీని బూతు స్థాయి నుండి బలోపేతం చెయ్యాలి, కెసిఆర్ సారధ్యంలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్క కార్యకర్తను బిఆర్ఎస్ పార్టీ గుర్తిస్తుందన్నారు. కార్యకర్తలను ప్రతి ఒక్కరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షకార్యదర్శులు వై చిరంజీవి,ఏలూరి శ్రీనివాస్ రావు,జడ్పీటీసీ పోట్ల కవిత, సొసైటీ చైర్మన్ చెరుకుమల్లి రవి,రైతు సమన్వయ సమితి కన్వీనర్ కిలారి మాధవరావు,సుడా డైరెక్టర్ బండారు కృష్ణ,జిల్లా బిఆర్ఎస్ నాయకులు పోట్ల శ్రీనివాసరావు డేరంగుల బ్రహ్మం దొడ్డపినేని రామారావు,సర్పంచుల సంఘం అధ్యక్షుడు చల్ల మోహన్ రావు, ఎస్టీ సెల్ మండల అధ్యక్ష కార్యదర్శులు మూడు సురేష్ భూక్యా నరసింహనాయక్,యూత్ అధ్యక్షులు రంగా,ఎస్సీ సెల్ అధ్యక్షులు చిరంజీవి, వైరా మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చింత నిప్పు నరసింహారావు, కొచ్చర్ల బిక్షం,బాబూలాల్,రవి,రాయల నాగేశ్వరావు భూక్యా మాన్సింగ్ సొందు,బానోత్ రాంబాబు,లకావత్ ప్రకాష్,దేవేందర్,చల్లగుండ్ల రమేష్, దావ విజయకుమార్ బానోత్ రవీంద్ర బత్తుల వెంకన్న,యర్ర కృష్ణ బానోత్ మాన్సింగ్,బానోత్ రవి,వీరన్న,నరసింహ రావు, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు గ్రామ అధ్యక్షులు టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మధిర చేరుకున్న మాదిగల సంగ్రామ పాదయాత్ర



**మధిర, మార్చి 28 (మనం న్యూస్):** ముదిగొండ మండలం మాదాపురం గ్రామ లో ప్రారంభమైన మాదిగల సంగ్రమ పాదయాత్ర మంగళవారం మధిర నియోజవర్గంలో చేరుకోవడం జరిగినది. ఈ పాదయాత్రలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎం ఎస్ పి జిల్లా నాయకుడు,, కొలికపొగు వెంకట్రావు మాదిగ , ముదిగొండ మండల ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు కట్టకూరి సురేష్ మాదిగ, యంద్రతి నాగరాజు మాదిగ , పడిశాల గురవయ్య, పడిశాల రాంబాబు మాదిగ ఈ పాదయాత్రలో పాల్గొన్నారు.



# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణి

**సత్తుపల్లి టౌన్, మార్చి 28 (మనం న్యూస్):** సత్తుపల్లి పట్టణ పరిధిలోని మైనార్టీ స్కూల్లో మంగళవారం నాడు యువసేవ సమితి ఆధ్వర్యంలో.. స్థానిక వార్డు కౌన్సిలర్ అద్దంకి అనిల్ కుమార్ చేతుల మీదగా పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్లను అందించడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ... విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, క్రమశిక్షణతో చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పేర్కొన్నారు.

# రామనవమి సందర్భంగా మద్యం దుకాణాలు బంద్

**తిరుమలాయపాలెం, మార్చి 28 (మన న్యూస్) :** శ్రీరామనవమి సందర్భంగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మద్యం షాపులను ఒకరోజు బంద్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ఎక్సైజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీరామనవమి పండగ సందర్భంగా మద్యం దుకాణాల బంద్. వైన్ షాపులు, కల్లు దుకాణాలు, బార్లు, రిజిస్టర్ క్లబ్లు ,పబ్లు ఇంక్లూడింగ్ ఫైవ్ స్టార్ హోటల్స్ లో బార్ రూమ్స్ మూసేయాలని ఆదేశించింది. ఎల్లుండి ఈ నెల 30వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 31 వ తారీకు ఉదయం 6 గంటల వరకు మద్యం దుకాణాలు బంద్ చేయాలని తన ఉత్తర్వుల్లో పేర్కొంది. 24 గంటల పాటు మద్యం దుకాణాలతో పాటు బార్లు కూడా బంద్ చేయాలని నగర ఎక్సైజ్ శాఖ ఆదేశాలు జారీ చేసింది.



# విద్యార్థులకు చిరుధాన్యాల పై అవగాహన, వ్యాసరచన పోటీలు

**తిరుమలాయపాలెం, 28 మార్చి (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం ప్రాజెక్టు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కాకరవాయి ఎర్రగడ్డ తిరుమలాయపాలెం సెక్టార్ పరిధిలోని కాకరవాయి గ్రామం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో,జూపెడ గ్రామంలోని రెండవ అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు చిరుధాన్యాలపై అవగాహన కల్పిస్తూ వారికి వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాకరకాయ సెక్టర్ సూపర్వైజర్ టి లక్ష్మి మాట్లాడుతూ మాట్లాడుతూ చిరుధాన్యాలు పంటలైన 9 రకాలు జొన్న, సజ్జ, రాగి, కొర్రలు, సామలు, ఆరికలు, వరిగలు, ఊదలు, ఆండు కొర్రలు మానవాళి ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడతాయని వివరించారు. ఈ చిరుధాన్యాలలో పిండిపదార్థాలు, మాంస కృత్తులు, ఇనుపధాతువు, కాల్షియం అనేక పోషక స్థాయిలు ఉంటాయని తెలిపారు.ఈ చిరుధాన్యాలు శరీరానికి శక్తిని, రక్తపుష్టిని అంది స్తాయని తెలిపారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించి వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్రావు, అంగన్వాడి టీచర్లు బొల్లికొండ సుహాసిని, దీకొండ బద్రావతి,గుంటి కవిత, నాగమల్లేశ్వరి, ఆయమ్మ కోటమ్మ గర్భిణీలు,బాలింతలు తల్లిదండ్రులు, బరువు తక్కువ ఉన్న పిల్లల తల్లిదండ్రులు హాజరయ్యారు.

# పెరుగుతున్న జనాభాకనుగుణంగా అభివృద్ధి చేపట్టాలి

## – జిల్లా కలెక్టర్ శశాంక



**మహబూబాబాద్, మార్చి 28 (మనం ప్రతినిధి):** మున్సిపాలిటీలలో పెరుగుతున్న జనాభా కనుగుణంగా అభివృద్ధి చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు.మంగళవారం తొర్రూరు మున్సిపాలిటీ వార్షిక బడ్జెట్ సమావేశం మున్సిపల్ చైర్మన్ మంగళ పెల్లి రామచంద్రయ్య ఆధ్వర్యంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ అధ్యక్షతన కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...11 కోట్ల 11 లక్షల నుండి మున్సిపల్ వార్షిక బడ్జెట్ 37 కోట్లకు చేరుకోవటం గర్వకారణంగా ఉందన్నారు పెరుగుతున్న జనాభా కనుగుణంగా అభివృద్ధి కూడా అదే రీతిలో చేపట్టాలన్నారు.వసతులు కల్పిస్తూ సేవలు మరింత పెంచుతూ పనుల వసూళ్లు చేపట్టాలన్నారు.తొర్రూరులో పట్టణం గుండా వెళ్లే జాతీయ రహదారి మాత్రమే విస్తరణకు నోచుకుందని మున్సిపల్ పరిధిలో ప్రత్యామ్నాయ రోడ్ల విస్తరణకు చర్యలు తీసుకోవాలన్నారు.తొర్రూరు మున్సిపాలిటీ వరంగల్ కు సూర్యాపేటకు మధ్యలో ఉండటం త్వరితగతిన అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు.భవిష్యత్తు తరాలకు ఇబ్బందులు ఏర్పడకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కి ప్రణాళికలు చేపట్టాలన్నారు.ప్రస్తుతం ఏడు కోట్ల ఖర్చుతో ఉన్న మున్సిపాలిటీ 15 నుంచి 16 కోట్ల వరకు ఖర్చు చేయగలిగితేనే భవిష్యత్తులో మరిన్ని నిధులు మంజూరయ్యే అవకాశం ఉందన్నారు.త్రాగునీరు ప్రధాన సమస్యగా ఉంటుందని గతంలో వేసిన పైపులైను మార్చవలసి ఉంటుందని అమృత టు లో నిధులు ఉన్నందున ట్యాంకు సామర్థ్యం పెంచుకుంటూ పైపులైన్లు నిర్మించుకోవాలన్నారు.పట్టణంలో వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ ప్రారంభించడం జరిగిందని 50 షాపులకు పైగా ఉన్న మార్కెట్ కేవలం 10 షాపులకే పరిమితం కారదని వీలైనంతవరకు మార్కెట్ను ఎక్కువగా వినియోగించుకుని అధిక ఆదాయంకు కృషి చేయాలన్నారు.వైకుంఠధామాలన్నీ పూర్తి చేయడం జరిగిందని ధోబి ఘాటులు మంజూరు చేసుకున్నామని తెలియజేస్తూ మేకలు గొర్రెలు వంటి మాంసం విక్రయాల కొరకు వదశాలను పట్టణానికి దూరంగా షడ్స్ నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు.వెలికట్ట గ్రామం తొర్రూరు మున్సిపాలిటీలో ఒక భాగంగా ఉందని ఆదాయం పెంచుకునే మార్గాలు అన్వేషించాలన్నారు.ఈ బడ్జెట్ సమావేశములో శిక్షణ కలెక్టర్ పింకేష్ కుమార్ మున్సిపల్ కమిషనర్ కుమార్ పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారి రంజిత్ కుమార్ వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి కౌన్సిలర్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మనం మహబూబాబాద్

## సీపీఐ పోరు యాత్ర



**మహబూబాబాద్ టౌన్, మార్చి 28 (మనం న్యూస్) :** మహబూబాబాద్ జిల్లా సిపిఐ కార్యాలయం లో భారత కమ్యూనిస్ట్ పార్టీ సోమవారం మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు ఆదివారం జరిగిన పోరుయాత్ర బహిరంగ సభ కొనసాగింపుగా ఈ ప్రెస్ మీట్ నిర్వహిస్తున్నట్లు సిపిఐ ప్రతినిధి కౌన్సిలర్ విజయ సారథి అన్నారు ఈ సమావేశంలో సిపిఐ జాతీయ నేత నారాయణ మాట్లాడుతూ బిజెపి తెలంగాణ రావడంలో ప్రధాన పాత్ర పోషించిన సాయుధ పోరాటాల అమరవీరులకు నివాళులర్పించి సెప్టెంబర్ 11 న వార్షికోత్సవాలు నిర్వహిస్తారని చెప్పిన అమిత్ షా అధికారంలోకి వచ్చినాక విభజన హామీలను తుంగలో తొక్కి ఆ ఊసే మరచిందన్నారు. ఇకపోతే రాహుల్ గాంధీ చెప్పినటువంటి దేశాన్ని మోసం చేసిన 29 మందిలో విజయ్ మాల్యా మినహా మిగతా 28 మంది గుజరాతి వారిని అందులో ఏడుగురు మోడీ ఇంటి పేరుతో ఉన్నవారిని అన్నమాట కు సుప్రీంకోర్టు ఇచ్చిన రెండేళ్ల జైలు శిక్షకు అనుసంధానంగా 24 గంటల్లోనే పార్లమెంట్ బహిష్కరణ చేయడం మోడీ దుశ్చర్యకు నిదర్శనీయమని, మరణ దండన విధించిన ఖైదీ కైనా సరే చివరి కోరిక ఏమిటి అని అడుగుతారని తనకు వ్యతిరేకంగా వస్తున్నారని రాబోయే ఎన్నికల్లో ఎలాగైనా ప్రతిపక్షం లేకుండా చేయాలని భావించిన మోడీ రాహుల్ గాంధీపై రేటు వేయడం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చని చెప్పుకొచ్చారు.

# రాహుల్ గాంధీపై అనర్హత వేటు ప్రజాస్వామ్యానికి చీకటి రోజు



**గార్ల, మార్చి 28 (మనం న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షుడు, ఎంపి రాహుల్ గాంధీపై అనర్హత వేటు ప్రజాస్వామ్యానికి చీకటి రోజు అని గార్ల మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు తాళ్ళపల్లి కృష్ణ గౌడ్ ముల్కనూరు ఎంపిటీసి మాజీ ఎంపిపి మాలోత్ వెంకట్ లాల్ లు అభివర్ణించారు. మంగళవారంనాడు కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షులు ఎంపీ రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత్వా రద్దుని నిరసిస్తూ స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయము ముందు నాయకులు సత్యాగ్రహ దీక్ష నిర్వహించారు. తొలుత సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రావూరి వెంకటరామయ్య నాయకులకు పూలమాలలు వేసి దీక్షను ప్రారంభించారు.ఈ సందర్భంగా గార్ల మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు తాళ్ళ పల్లి కృష్ణ గౌడ్, మాజీ ఎంపీపీ ముల్కనూరు ఎంపిటీసి మలోత్ వెంకట్ లాల్ జాతీయ స్త్రీ శక్తి అవార్డ్ గ్రహీత షంషాద్ బేగంలు మాట్లాడుతూ బిజేపి పాలనలో దేశంలో మతాల మధ్య కులలా మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తోందని ఆరోపించారు. బిజేపి ప్రభుత్వం పాలనలో దేశ సంపందను ప్రైవేట్ వ్యక్తులకు సంస్థలకు అమ్మిన బిజేపి ప్రభుత్వ అవినీతిని ప్రశ్నించిన రాహుల్ గాంధీ సభ్యత్వాన్ని రద్దు చేయడం వారి నియంత పాలనకు నిదర్శనమని భవిష్యత్ లో బిజేపి నాయకులు చేసిన తప్పులకు ప్రజలే బుద్ధి చెప్తారని బిజెపి నాయకులు తీహార్ జైలుకు వెళ్ళటం ఖాయమని అన్నారు. .బిజెపి ప్రభుత్వం చేసే పనిని దేశములోని మేధావులు,ప్రజాస్వామిక వాదులు,విద్యార్థులు అన్ని వర్గాల ప్రజలు ద్వేషిస్తున్నారని అన్నారు.మోడీ ఇప్పటికైన ఆత్మ పరిశీలన చేసుకొని ప్రజా స్వామ్య బద్ధంగా పరిపాలన చేయాలని లేనియడల ప్రజలు తిరగ పడే రోజు వస్తుందని వారు హెచ్చరించారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు.ఈ దీక్షకు మద్దతుగా ఇల్లందు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ జీ రవి , భద్రం, దారవత్ కృష్ణ, ఆనంద్, తిరుమల, గోపాల్ లు సంఘీభావం ప్రకటించారు.అనంతరం దీక్షలో పాల్గొన్న నాయకులకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావూరి వెంకటరామయ్య డాక్టర్ జీ రవిలు నిమ్మరసం ఇచి దీక్షను విరమింపజేశారు. ఈ నిరసన కార్యక్రమం లో గార్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీటీసీ సుజాత రామారావు, జవహర్ లాల్ నెహ్రూ ,ధీకొండ రాము, మాజి ఎంపీటీసీ జగన్నాథం, జనార్దన్ దొర, జెన్నయ్య, బీమా నాయక్ ,ఎద్దు రవి ,భూక్యా హరి , పళ్ళ నర్సయ్య ,హకీమ్ సాబ్, పోలం పల్లి బిక్షపతి, ఎర్ర గడ్డ శ్రీనివాస్, గొసూ కోటేసు, ఆస్మత్ , మహిళ నాయకులు మెరుగు వినోద, కమల, యూత్ కాంగ్రెస్ నాయకులు గౌస్ నాగేష్, సాయి కుమార్, రాజేష్ పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులు పంపిణి



**మహబూబాబాద్ టౌన్, మార్చి 28 (మనం న్యూస్) :** మహబూబాబాద్ టౌన్ మండల రెవెన్యూ ఆఫీస్ నందు మంగళవారం జరిగిన కళ్యాణ లక్ష్మి షాది--ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమములో ఎమ్మెల్యే శంకర్ నాయక్ పాల్గొని మొత్తం 218 (మహబూబాబాద్ టౌన్ లో 113 రూరల్ 105 )చెక్కులు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమములో ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆడపిల్లకు మేనమామ లాగా కళ్యాణ లక్ష్మి షాది--ముబారక్ ద్వారా లక్ష నుటపదహరు రూపాయలు అందజేయడం జరుగుతుందనీ పెళ్లికి వచ్చిన బంధువైన 5వేలు ఇస్తారో లేదో కానీ ప్రతీ ఆడపిల్ల పెళ్లికి లక్ష రూపాయలు ఇవ్వడం అభినందనీయమనీ ఏ రాష్ట్రం లో కూడా ఇటువంటి పథకం లేదని కొనియాడారు. సకల జనుల సమ్మె ద్వారా సాధించుకున్న తెలంగాణలో బిజేపి అరాచకాలు చేస్తోందని గ్యాస్ సిలిండర్ ధరను 400 నుంచీ 1200 చేసిందని కుల మత రాజకీయాలు చేస్తు విద్వేషాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మహబూబాబాద్ లో 450 డబుల్ బెడ్రూం లు అందుబాటులోకి వచ్చాయని త్వరలోనే వాటిని లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగతుందన్నారు అలాగే జాగా వున్న వారికి 3 లక్షలు చొప్పున గృహ నిర్మానం కొరకు ఇవ్వబోతున్నారనీ తెలియ చేశారు అలాగే ఇంకా ఇళ్లు లేనివారు ఎవరైనా ఉంటే జి ఓ నం 58 ద్వారా అందజేస్తామని దానికోసం ఏప్రిల్ 1 నుంచీ మీసేవ ద్వారా అప్లయ్ చేసుకొవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్ నాయక్ తో పాటు, ఛైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ పరిద్, ఎం ఆర్ ఓ నాగ భవానీ, నునవత్ ప్రియాంక, గద్దె రవి, చిట్యాల జనార్థన్, గోగుల రాజు పాల్గొన్నారు.

# స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ ఫేస్ 2 కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

## – శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ ఈదురు రాజేశ్వరి



**పెద్దవంగర, మార్చి 28 (మనం న్యూస్) :** స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ ఫేస్2 కార్యక్రమాన్ని గ్రామాలలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి అన్నారు, మంగళవారం రోజున మండలంలోని బావోజి తండా గ్రామపంచాయతీలో రెండవ రోజు శిక్షణలో భాగంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ రాజేశ్వరి 100% మరుగుదొడ్ల వినియోగం, తడి పొడి చెత్తను వేరు చేయడం, ప్లాస్టిక్ నిర్మూలన, ప్రతి ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం, ఇంకుడు గుంతలను వాడుకోవడం మరియు పచ్చదనం పరిశుభ్రత మీద స్థానిక సర్పంచ్ బానోత్ జమునతో కలిసి ఊరంతా తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు,అనంతరం కిష్ట తండాలో ఇటీవల కురిసిన అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులను కలిసి నష్టపోయిన పంటలను పరిశీలించి ప్రతి రైతుకు పంట నష్టపరిహారం ప్రభుత్వమే చెల్లిస్తుందని భరోసా కల్పించారు,ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, ఏపిఎం నరేంద్ర కుమార్, ఎంపీఓ సత్యనారాయణ, స్వచ్ఛభారత్ మిషన్ కోఆర్డినేటర్లు రవి, శ్రావణ్, సిసి సుధాకర్, మండల రైతు సెల్ ప్రధాన కార్యదర్శి భానోత్ గోపాల్, బావోజి తండా ఉప సర్పంచ్ జాటోత్ భాస్కర్, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి టీచర్లు, ఫీల్ అసిస్టెంట్లు, సిఏలు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కును అందించిన ఎంపీపీ



**పెద్దవంగర, మార్చి 28 (మనం న్యూస్) :** రాష్ట్రంలో ఆడపిల్లలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా లక్ష 116 రూపాయలు ఇస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి అన్నారు, మంగళవారం రోజున మండలంలోని బావోజీ తండాలో స్థానిక సర్పంచ్ భానోత్ జమునతో కలిసి బానోత్ చంద్రకళకు ఒక లక్ష 116 రూపాయల కల్యాణ లక్ష్మి చెక్కును అందించారు, ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లలకు మేనమామ కేసీఆర్ అని కొనియాడారు, ఈ కార్యక్రమంలో ఆర్ఐ లష్కర్, ఎంపీఓ సత్యనారాయణ, జూనియర్ పంచాయతీ కార్యదర్శి పరమేష్, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి మార్కులతో పాటు మార్పు అవసరం

**– బడుగు బిడ్డల భవిత 2వ బాసరగావందేమాతరం ఫౌండేషన్**

**– మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

**మహబూబాబాద్, తొర్రూరు మార్చి 28 (మనం ప్రతినిధి):** ప్రతి విద్యార్థికి మార్కులతోపాటు మార్పు అవసరమని పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లపై ప్రత్యేక ప్రేమానురాగాలు చొరవ చూపాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మంచినీటి సరఫరాల శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మంగళవారం వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి విద్యార్థుల పబ్లిక్ పరీక్షల ప్రత్యేక అధ్యయన శిబిరం ముగింపు, పాదపూజ కార్యక్రమానికి జిల్లా పాలన అధికారులతో కలిసి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ చదువు జీవితాల్లో వెలుగులు నింపే జ్ఞాన నేత్రమని, తల్లిదండ్రులు పిల్లల పట్ల నిర్లక్ష్యం చేయవద్దని, లక్ష్యం పట్టుదల భావనతో ఎదుగుదలకు తగు ప్రోత్సాహం అందించాలని అన్నారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను అన్ని సకల సౌకర్యాలు మౌలిక వసతులతో మన ఊరు – మనబడి కింద 7 వేల కోట్లుతో దఫాలవారీగా ప్రభుత్వ పాఠశాలలను అప్గ్రేడ్ చేస్తున్నామని, కమిటీలో నెంబర్ గా ఉన్నందుకు గర్వపడుతున్నానని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారని, ప్రైవేటుకు దీటుగా విద్యాభ్యాసం జరుగుతుందని 50 రోజులు నిర్వహించిన, వందేమాతరం ఫౌండేషన్ 18 సంవత్సరాల ఆకాంక్షను విద్యార్థులు 10/10 మార్కులు సాధించి పేరు ప్రతిష్టలను, తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చి బహుమతిగా అందించాలని మంత్రి అన్నారు. 2 తెలుగు రాష్ట్రాల్లో, దేశ విదేశాల్లో వందేమాతరం ఫౌండేషన్ సేవలు విద్యారంగంలో ఖ్యాతిని సంతరించుకున్నాయని, 18 సంవత్సరాలకు పైగా ఇలాంటి ప్రత్యేక శిక్షణ శిబిరాలతో ఎంతోమంది జీవితాల్లో రవీందర్ రావు వెలుగులు నింపారని అన్నారు. 400 మంది ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 50




రోజులపాటు విలువలతో కలిగిన విద్యను అందించడంతోపాటు కార్పొరేట్ స్థాయి విద్యార్థులకు దీటుగా శిబిరం ద్వారా మేల్కువలు నేర్పించడం జరిగిందని మంత్రి తెలిపారు.ఒక్క శిబిరానికి 25 నుండి 30 లక్షల ఖర్చు వస్తుందని తెలుపనైదని అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని, పిల్లలు బాగా చదువుకోవాలని, నితిన్ భవనంలో ప్రత్యేకంగా బాలికలకు 10 లక్షల రూపాయలతో డార్మెంటరీ ఏర్పాటు చేయనైనదని, పూర్తి నిర్మాణ పనులకు 20 లక్షలు కేటాయిస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షల్లో 10/10 జిపి మార్కుల దిశగా, ప్రశాంతమైన మనసుతో పరీక్షలు రాయాలని, మానవ విలువలతో జీవితం కొనసాగించుటకు చదువు ఉపయోగపడాలని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు భవిష్యత్తులో మార్గదర్శనం చేసే స్థాయికి ఎదగాలని, వందేమాతరం ఫౌండేషన్ 18 సంవత్సరాల కృషిని మీ ఫలితాల్లో చూపించాలని, సుమారు 6500 జిల్లాల్లో 10వ తరగతి విద్యార్థులు చదువుతున్నట్లు, పేరెంట్స్ కు పిల్లలపై ప్రధాన నమ్మకం ఉండాలని కలెక్టర్ శశాంక అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అభిలాష అభినవ్, ట్రైనీ కలెక్టర్ పింకేష్ కుమార్, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రేవలేషన్ చైర్మన్ లక్ష్మారెడ్డి, జడ్పిటిసి శ్రీనివాస్, డి ఈ ఓ రామారావు, ఆర్డిఓ ఎల్ రమేష్, తహసిల్దార్ నాగేంద్ర ప్రసాద్, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కొత్త పాలకవర్గం ఎన్నిక

**కేసముద్రం, మార్చి 28 (మనం న్యూస్) :** మహబూబాబాద్ జిల్లాలోని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ కొత్త పాలకవర్గం సోమవారం ఎన్నికయింది చైర్మన్ గా నీలం సుహాసిని దుర్గేష్ వైస్ చైర్మన్ గా రాంపల్లి రవి ఎన్నికయ్యారు ఈ సమావేశానికి మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ అధ్యక్షత వహించగా మంత్రి సత్యవతి రాథోడ్, రాష్ట్ర నేత బండ ప్రకాష్ సర్పంచులు జెడ్పిటిసిలు ఎంపీటీసీలు జడ్పీటీసీల ఫోరం అధ్యక్షులు ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు సమక్షంలో కొత్తగా ఎన్నికైన వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వైస్ చైర్మన్ డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోనే వ్యవసాయ మార్కెట్జూ కమిటీలో రిజర్వేషన్లు కల్పించినటువంటి సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్కు ఎల్లవేళలా సహకరించాలని రానున్న ఎన్నికల్లో మరల బిఆర్ఎస్ కే ఓటు వేసి మూడోసారి ఆశీర్వదించి మద్దతుగా నిలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ ఒకప్పుడు మార్కెట్ కమిటీల్లో ఎమ్మెల్యే అనుచర వర్గం ఉండేదని మార్కెట్ కమిటీల్లో కూడా రిజర్వేషన్లు కల్పించి సామాన్యులకు సైతం మార్కెట్ కమిటీల్లో అవకాశాలు కల్పిస్తున్నటువంటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పుడు దేశ రాజకీయాల్లో వెళ్లి దేశంలో ఉన్న రైతులకు మంచి చేయాలనే ఉద్దేశంతో 'అబ్ కీ బార్ కిసాన్ క సర్కార్'అనే నినాదంతో ముందుకెళ్తున్నారని ఇప్పటికే మహారాష్ట్ర లాంటి రాష్ట్రాలలో బహిరంగ సమావేశాలు నిర్వహించి తెలంగాణలో రైతులకు పొందుతున్న లబ్ధి గురించి అక్కడి రైతన్నలకు తెలియజేశారు అన్నారు అనంతరం కొత్తగా ఎన్నికైన చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్ కు ఎమ్మెల్యే శంకర్ నాయక్ మంత్రి సత్యవతి రాథోడ్ శుభాకాంక్షలు తెలియజేసి చైర్మన్ సీట్లు కూర్చోబెట్టి శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్ నాయక్ తో పాటు సత్యవతి రాథోడ్ బండ ప్రకాష్ ఎంపీటీసీలు జడ్పీటీసీలు బారాస ముఖ్య కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# స్త్రీల ఆరోగ్య సమస్యలు పరిష్కరించాలి

**– జిల్లా కలెక్టర్ కే శశాంక.**



**మహబూబాబాద్, మార్చి 28 (మనం ప్రతినిధి):** ఆరోగ్య మహిళతో స్త్రీల అనారోగ్య సమస్యలు పరిష్కరించడంలో వైద్యాధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, శాంపుల్స్, రిఫరెల్స్ పెంచాలని జిల్లా కలెక్టర్ కె శశాంక అన్నారు.మంగళవారం ఉదయం తొర్రూర్ పి.హెచ్.సి లో ఆరోగ్య మహిళ ప్రత్యేక శిబిరాన్ని అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి దర్శించారు.పి హెచ్ సి ఆవరణలో ఏర్పాటు చేసిన, వివరాల నమోదు, ఆన్లైన్ నమోదు, ఆయుష్, స్త్రీ పురుషుల ప్రత్యేక ఓపి గదులను పరిశీలించారు. అన్ని విధాలుగా రోగులకు ఆరోగ్య సమస్యలపై పరీక్షలు విధిగా నిర్వహించాలని, శాంపిల్స్ స్వీకరించి, రోగులను గుర్తించాలని తగ్గట్టుగా రిఫర్ చేయాలని, మెడికల్ ఆఫీసర్లు వారంలోగా సంబంధిత వైద్యాధికారులకు రిఫర్ చేయాలని, రోగులు వెళ్లేట్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని పూర్తి డేటాను ప్రింటు విధంగా ఆన్లైన్ సైట్ లో నమోదు చేయాలని, రిఫరల్, శాంపుల్స్ చేయడం పెరిగేటట్లు చూడాలని పలు అంశాల పట్ల అవగాహన పెంచుకోవాలని సూచన సలహాలు ఇచ్చారు అనంతరం ఆరోగ్య మహిళా రికార్డు పుస్తకాన్ని పరిశీలించారు. ప్రతి మహిళా ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో, మహిళలు ప్రధానంగా ఎదుర్కొనే 8 సమస్యలకు వైద్యం అందించడం కోసం ఆరోగ్య మహిళ కార్యక్రమం నిర్వహించ బడుతుందని, ప్రతి మంగళ వారం మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మహిళలు ప్రధానంగా ఎదుర్కొనే సమస్యలకు వైద్యం అందించబడుతుందని కలెక్టర్ తెలిపారు. ఉదయం9 గంటల నుండి 1గంట వరకు ఓపి చూడాలని, వైద్యాధికారులు అందుబాటులో ఉండాలని, ఆరోగ్య మహిళ కార్యక్రమం పై మరింత అవగాహన కల్పించాలని, తీసుకోవలసిన జాగ్రత్తలు పౌష్టికాహారం పై మహిళలకు అవగాహన కల్పిస్తూ, రాష్ట్రస్థాయిలోనే తొర్రూర్ పి హెచ్ సి ఉండేట్లు వైద్యాధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రమాదేవి, డిప్యూటీ డిఎం హెచ్ ఓ జి. మురళీధర్, ఆర్డిఓ ఎల్ రమేష్, మెడికల్ ఆఫీసర్ నీరజ్, ఆయుష్ సీనియర్ మెడికల్ నిరంజని, మున్సిపల్ కమిషనర్ కుమార్, తహసిల్దార్ నాగేంద్ర ప్రసాద్, మెడికల్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.



# వేసవిలో అధిక ఉష్ణోగ్రతలకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి...

**– జిల్లా కలెక్టర్ శశాంక**

**మహబూబాబాద్, మార్చి 28 (మనం ప్రతినిధి):** మండువేసవిలో అధిక ఉష్ణోగ్రతలకు ప్రతి ఒక్కరూ ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు.మంగళవారం ఐడిఓసి లోని కలెక్టర్ సమావేశ మందిరంలో వేసవిలో అధిక ఉష్ణోగ్రతల పట్ల తీసుకుని చర్యలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూలీలకు పని కల్పిస్తూ త్రాగునీరు సౌకర్యం తప్పనిసరిగా కల్పించాలని ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతి రెండు రోజులకు ఒకసారి అయినా ఆశాలతో ఉపాధి హామీ కూలీల ఆరోగ్యాన్ని పరీక్షింప చేయాలన్నారు.రైతులు తమ పంట చేలల్లో చెత్తను తగలబెట్టకుండా ఈ వ్యవసాయ అధికారులు అవగాహన పరచాలన్నారు హరితహారం లో మొక్కలు కాలిపోతే నష్టపరిహారం చెల్లించాల్సి వస్తుందన్నారు.మున్సిపాలిటీలలో గ్రామపంచాయతీలలో బస్టాండ్లలో రైల్వేస్టేషన్లో మార్కెట్లలో తప్పనిసరిగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు అధికారులు గానీ ఉద్యోగులు గాని వేసవిలో క్షేత్రస్థాయిలో పర్యటించరాదని సూచిస్తూ ఉదయమే వెళ్లాలన్నారు పశువులకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు పారిశుద్ధ్య కార్మికులు కూడా మండుటెండలో పని చేయించరాదని పని వేళలు మార్పు చేయాలని అధికారులకు సూచించారు.

డాక్టర్లు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని 60 సంవత్సరముల దాటిన వారికి త్వరితగతిన వైద్యం అందించి పంపాలన్నారు వసతి గృహాలలో వేసవి ఉష్ణోగ్రతను దృష్టిలో పెట్టుకొని విద్యార్థులను ఆరుబయట తిరగనీయరాదన్నారు.నీటిపారుదల శాఖ అధికారులు వేసవిలో కాలువలను శుభ్రం చేయించాలని కలెక్టర్ ఆదేశించారు.వేసవిలో ఎక్కడ ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

జిల్లా ఫైర్ శాఖ అధికారులు అందుబాటులో ఉండాలని ఫోన్ కాల్స్ కు స్పందించాలన్నారు.త్రాగునీటి కొరత రానీయరాదని ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ జెడ్పి సీఈవో రమాదేవి పిడి డిఆర్డిఏ సన్యాసయ్య ఆర్డీవోలు కొమరయ్య రమేష్ ఇంజనీరింగ్ అధికారులు జిల్లా అధికారులు పాల్గొన్నారు

# చిరుధాన్యాల వల్లనే సంపూర్ణ ఆరోగ్యం

**– అడిషన్ అండ్ ఫుడ్ ప్రాసెసింగ్ ఇన్ మిల్లెట్స్ పై అవగాహన కార్యక్రమం**



**పెద్దవంగర, మార్చి 28 (మనం న్యూస్) :** మానవులకు చిరుధాన్యాల వలన సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి అన్నారు, మంగళవారం రోజున మండలంలోని చిట్యాల రైతు వేదికలో సొసైటీ ఫర్ లక్ష్యం సోషల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నాబార్డ్ వారి సహకారంతో వాల్యూ ఎడిషన్ అండ్ ఫుడ్ ప్రాసెసింగ్ ఇన్ మిల్లెట్స్ పై అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీపీ రాజేశ్వరి మాట్లాడుతూ పోషక విలువలు కలిగిన చిరుధాన్యాలను ప్రతి ఒక్కరు ఆహారంగా తీసుకోవాలని, మానవ జీవితానికి ఇవి ఎంతగానో దోహదపడతాయని, ఆరోగ్యకరమైన మానవ జీవితాన్ని గడపాలంటే ఈ చిరుధాన్యాలను కచ్చితంగా తీసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రావుల శ్రీనివాస్ రెడ్డి, నాబార్డు ఏజీఎం చంద్రశేఖర్, ఏపిఎం నరేంద్ర కుమార్, లక్ష్యం సోషల్ ఆర్గనైజేషన్ చైర్మన్ శేఖర్, సీఈవో లత, సైంటిస్ట్ స్వరూప, సీసీ సుధాకర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలు నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు.....

## – కలెక్టర్ శశాంక.



**మహబూబాబాద్, మార్చి 28 (మనం ప్రతినిధి):** పదవ తరగతి పరీక్షల నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు.మంగళవారం ఐ డి ఓ సి లోని కలెక్టర్ సమావేశ మందిరంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో పదో తరగతి పరీక్షల నిర్వహణపై ఏర్పాట్లను సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఏప్రిల్ 3 నుండి 13 వరకు నిర్వహించే పదవ తరగతి పరీక్షలకై209 పాఠశాలలకు సంబంధించిన 4160 విద్యార్థులు 4301 విద్యార్థినిలు మొత్తంగా 8461 మంది పదవ తరగతి పరీక్షలు రాసేందుకు 50 కేంద్రాల ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ఉదయం 9 :30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12:30 వరకు జరిగే పరీక్షలకు విద్యార్థులు ఉదయం 8:30 గంటలకే పరీక్షా కేంద్రానికి చేరుకోవాల్సి ఉంటుందన్నారు .అందుకు తగినట్లుగా ఆయా సమయాలలో ఆర్టీసీ బస్సులు నడపాలని కలెక్టర్ ఆర్టీసీ అధికారులకు సూచించారు.ప్రతి పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో జిరాక్స్ సెంటర్లు మూసి వేయించడం జరుగుతుందన్నారు.ప్రతి పరీక్ష కేంద్రంలో చీఫ్ సూపర్డెంట్ ఉంటారని సీసీ కెమెరాల పర్యవేక్షణలో ప్రశ్నాపత్రాలు తెరవడం జరుగుతుందన్నారు.పర్షప్ కేంద్రాలు పరిశుభ్రంగా ఉంచేందుకు త్రాగునీరు ఏర్పాటు చేసేందుకు పట్టణాలలో మున్సిపాలిటీ అధికారులు మండలాలలో గ్రామపంచాయతీ సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు ప్రతి పరీక్ష కేంద్ర ఆవరణలో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు.విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరా లో అంతరాయం లేకుండా చూడాలన్నారు ప్రతి పరీక్ష కేంద్రంలో ఫాన్సు ట్యూబ్ లైట్లు తప్పనిసరిగా ఉండాలని అధికారులకు సూచించారు. ఇనుగుర్తి మండల కేంద్రం సీకేటగిరి లో ఉన్నందున పోలీస్ శాఖ అధికారులు అందుబాటులో ఉండాలన్నారు జిల్లాలోని గార్ల మండలానికి ఆర్టీసీ సౌకర్యం లేనందున ఖమ్మం నుండి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో ఆదనపు కలెక్టర్ డేవిడ్ జెడ్పి సీఈవో రమాదేవి డిఆర్డిఏ పిడి సన్యాసయ్య విద్యాశాఖ అధికారి రామారావు విద్యుత్ శాఖ అధికారి నరేష్ వైద్యశాఖ అధికారి హరీష్ రాజు పంచాయతీ అధికారి ధన్ సింగ్, మున్సిపల్ కమిషనర్లు తొర్రూరు కుమార్ డోర్నకల్ శ్రీనివాస్ మహబూబాబాద్ డి ఈ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు...: కలెక్టర్

**మహబూబాబాద్, మార్చి 28 (మనం ప్రతినిధి):** జిల్లాలో పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్ డౌన్లోడ్ విషయంలో ఇబ్బందులు ఎదురైతే కంట్రోల్ రూమ్ నెంబర్లు 9849761012 కు గాని 7995087625 కాల్ చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు.ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థులకు హాల్ టికెట్లు జారీ చేయకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థుల భవిష్యత్తు ఎంత ఉన్నతమైనదని గ్రహించాలన్నారు.పరీక్ష కేంద్రాలలో పదవ తరగతి పరీక్షలు రాసే విధంగా డ్యూయల్ డెస్కు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు.తెలుగు హిందీ మ్యాథ్స్ సోషల్ సబ్జెక్టులకు 30 నిమిషముల ముందుగా ఆబ్జెక్టివ్ ఇవ్వబడుతుందని, ఇంగ్లీష్ పేపర్ కు మాత్రం పేపర్ తోనే ఆబ్జెక్ట్ ఇవ్వబడుతుందని, ఫిజికల్ సైన్స్ బయాలజికల్ సైన్స్ పేపర్లకు ఆబ్జెక్టివ్ల 15 నిమిషంలో ముందుగా ఇవ్వబడుతుందని ఇట్టి మార్పులు విద్యార్థులు అందరూ గమనించాలని కలెక్టర్ కోరారు. అలాగే విద్యార్థులు కూడా గతంలో 11 పేపర్లతో 11 రోజులు పరీక్షలు జరిగేవని ప్రస్తుతం 6 పేపర్లతోటే పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలియజేస్తూ పరీక్షల పట్ల అవగాహన పొందాలన్నారు.పరీక్షా కేంద్రాలలో సెల్ ఫోన్లు అనుమతించబడవని తెలియజేశారు.

# ఎంఎస్పీ చట్టాన్ని ఎప్పుడు తీసుకొస్తారు?

- అసలు చట్టం తెచ్చే ఉద్దేశం ఉందా? లేదా?
- ఆందోళన సందర్భంగా రైతులపై పెట్టిన కేసులను ఎందుకు ఉప సంహరించుకోలేదు?
- ఎంఎస్పి పై కేంద్రమంత్రి ఇచ్చిన సమాధానంపై ఎంపీ నామ అసంతృప్తి,మండిపాటు

**ఖమ్మం, మార్చి 28 (మనం బ్యూరో) :** వ్యవసాయ పంటలకు మద్దతు ధర (ఎంఎస్పీ) కల్పించేందుకు ఉద్దేశించిన చట్టాన్ని తీసుకురావడంలో కేంద్ర ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, అసలు చట్టాన్ని ఎప్పుడు తీసుకొస్తారు? తీసుకువచ్చే ఉద్దేశం ఏమైనా కేంద్రానికి ఉందా? లేదా అని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు నామ నాగేశ్వరావు కేంద్ర ప్రభుత్వాన్ని లిఖితపూర్వకంగా ప్రశ్నించారు. డిసెంబర్, 2021లో రైతులు రోడ్ల మీదకు వచ్చి చేసిన ఆందోళన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఈ మేరకు ఎంఎస్పీ చట్టానికి హామి ఇచ్చిందని, కానీ ఇంత వరకు చట్టాన్ని మాత్రం తీసుకురాలేదన్నారు. ఈ విషయమై తానడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ మంగళవారం ఇచ్చిన సమాధానం పట్ల నామ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. చట్టాన్ని ఎప్పుడు తీసుకువస్తారని అడిగితే సరైన నమాధానం ఇవ్వకుండా తప్పించుకునే పద్దతిలో నమాధానం ఇవ్వడం పట్ల నామ తీవ్రంగా ఆపేక్షించారు. వ్యవసాయ వ్యయాలు, ధరల కమిషన్ సిఫార్సుల మేరకు కేంద్ర మంత్రిత్వ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వాలు, డిపార్టుమెంట్ల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని, వ్యవసాయ పంటలకు మద్దతు ధర నిర్ణయించడం జరుగుతుందని చెప్పారే కానీ ఎప్పుడు చట్టాన్ని తీసుకువస్తారో మాత్రం వెల్లడించలేదని నామ తెలిపారు. పైగా రైతుల ఆందోళన సందర్భంగా రైతులపై పెట్టిన కేసులను ఉనంహరించుకోవాలని కోరినప్పటికీ ఆ విషయాన్ని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే చూసుకుంటాయని కేంద్ర మంత్రి స్పష్టం చేశారన్నారు. అయితే ఆనాడు రైతులపై పెట్టిన పోలీస్ కేసుల సంగతి గురించి మాత్రం కేంద్ర మంత్రి చెప్పడం లేదన్నారు. రైతుల ఆదాయ భద్రతను నిర్ధారించడానికి ఎంఎస్పి చుట్టూ చట్టపరమైన ఫ్రేమ్ వర్క్ ను బలోపేతం చేసే విషయంలో కూడా కేంద్ర మంత్రి తప్పించుకునే ధోరణితో సమాధానం చెప్పారని నామ చెప్పారు. ఎంఎస్పి కింద మరిన్ని ఉత్పత్తులను పెంచాలని యోచిస్తున్నారా? అన్న ప్రశ్నకూ సరైన సమాధానం ఇవ్వలేదన్నారు. రైతులపై కేంద్ర ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉందో కేంద్ర మంత్రి ఇచ్చిన సమాధానం తేటతెల్లం చేస్తుందని నామ మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైన వ్యవసాయ పంటలకు కనీన మద్దతు ధర చట్టాన్ని తీసుకొచ్చి, తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని నామ డిమాండ్ చేశారు. అంతేకాకుండా రైతుల ఆందోళన సందర్భంగా డిసెంబర్ 2021లో రైతులపై నమోదు చేసిన అన్ని రకాల పోలీసు కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. ఎంఎస్పీ లక్ష్యాలను సాధించడానికి ఎఫ్ సీఐ, స్టేట్ ఏజెన్సీల ద్వారా గోధుమలకు మద్దతు ధర అందిస్తున్నట్లు కేంద్రమంత్రి చెప్పుకొచ్చారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఎంఎస్పీ ద్వారా దేశం వ్యాప్తంగా వరి,గోదుమలు రైతులు లబ్ధిపొందుతున్నారని అన్నారు. వరి విషయంలో 10098412 మంది రైతులు లబ్ధిపొందుతున్నారని తెలిపారు. అలాగే గోధుములకు సంబంధించి 1,78,3,192 మంది రైతులు లబ్ధిపొందుతున్నారని కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు. అయితే తెలంగాణ విషయానికి వస్తే ఇక్కడ కూడా తీవ్ర వివక్షతే చూపించారు. గోధుములకు సంబంధించి ఏ ఒక్క రైతుకు లబ్ది చేకూరకపోవడం గమనార్హం. వరికి సంబంధించి కేవలం 989090 మంది రైతులు ప్రయోజనం పొందినట్లు ప్రభుత్వ గణాంకాలు వెల్లడిస్తున్నాయి.



# రాముతండా గ్రామంలో మహిళా శిశు మహోత్సవాలు

## – సరైన పోషణ ఆరోగ్య తెలంగాణ పోషణ పక్షం కార్యక్రమం

**డోర్నకల్, మార్చి 28 (మనం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసుకున్న పోషణ పక్షం కార్యక్రమం ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తుండు ఉండగా అంతర్జాతీయ చిరుధాన్యాల మహోత్సవంలో భాగంగా డోర్నకల్ ప్రాజెక్టు పరిధిలోని సూపర్వైజర్ కందిరాజు నీరజరాణి అధ్యక్షతన ఉయ్యాలవాడ సెక్టార్ రాము తండా జీ. బి. డోర్నకల్ మండల కేంద్రంలోని రాము తండా గ్రామపంచాయతీ( జీ.బి) లో నిర్వహించడం జరిగింది ముఖ్యఅతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ నునావత్ బద్రు నాయక్ హాజరై నేటి సమాజంలో ప్రతి ఒకరికి ఆహారంలో చిరుధాన్యాలు తినడం ఎంతో ముఖ్యమైనదని అన్ని రకాల చిరుధాన్యాలను సమపాలలో కలిపి ఉదయం సాయంత్రం కొన్ని చిరుధాన్యాలను మొలకెత్తించి గింజలుగా తినడం వలన శరీరానికి అన్ని రకాల విటమిన్సులు, ప్రోటీన్లు సమపాలలో కలిసి ఉంటారని అన్నారు ప్రతి ఒక్క మహిళ ప్రతి ఒక్క గర్భిణి ప్రతిరోజు పాలను రాజా కూరగాయలను ఆకుకూరలను కూరగాయలను గుడ్లను పుష్టికంగా తీసుకోవాలని మన తాత ముత్తాతలు వీటిని తినడం వల్ల ఆరోగ్యంగా వంద సంవత్సరాలు జీవించేవారిని నేడు మనం వీటిని తినడంమరిచి విటమిన్ లోపంవల్ల చిన్నతనంలోనే కంటి దంత సమస్యలు జుట్టు తెల్లవడం ఊరికనే అలసిపోవడం వంటి పలురకాల అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి సర్పంచ్ నునావత్ బద్రు నాయక్ వస్తుందని సూచించారు. అనంతరం నవజాత శిశువుకు అన్న ప్రసన్న వేడుక ఘనంగా నిర్వహించారు నునావత్ అనిల్ వైఫ్ ఆఫ్ సుమ, నునావత్ శిరీష వైఫ్ ఆఫ్ శంకర్ ,లూనావత్ అఖిల వైఫ్ ఆఫ్ శంకర్, శిశువులకు అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ కందిరాజు నీరజారాణి, రాము తండా గ్రామ సర్పంచ్ బద్రు నాయక్, గ్రామ కార్యదర్శి నవీన్ కుమార్ , ఉపసర్పంచ్ సోమల నాయక్, రాయల ఉషారాణి గుగులో తండా అంగన్వాడి ఉపాధ్యాయురాలు, తడారి పుష్పలత బట్టు తండా అంగన్వాడి ఉపాధ్యాయురాలు, అజ్మీర శ్రీదేవి రాము తండా అంగన్వాడి ఉపాధ్యాయురాలు, అన్నేపతి సత్యవతి లకవ తండా ఉపాధ్యాయురాలు, రాము తండా ఏ.ఎన్.ఎం. మొదర బోయిన రమాదేవి, ఆశవర్కర్ బట్టు జ్యోతి, లావుడియా సోనీ ఆయా కమలి ఆయా మక్కి ఆయా భూక్య బిఖ్య సిబ్బంది మహిళలు పిల్లలు గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు డిజిటల్ సేవలపై అవగాహన



**డోర్నకల్, మార్చి 28 (మనం న్యూస్) :** ప్రపంచ దేశాలు డిజిటల్ రంగం అందుబాటులోకి రావడంతో విద్యార్థులకు డిజిటల్ సేవలు విద్యార్థులను ఆదర్శ వంతులుగా తీర్చిదిద్దేందుకు డిజిటల్ అకాడమీ కిసాన్ పరివార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతో డిజిటల్ అకాడమీ కిసాన్ పరివార్ సంస్థ ఎండి భూపాల్ నాయక్, సోమవారం డోర్నకల్ మండల మున్సిపల్ కేంద్రంలోని బ్రిలియంట్ పాఠశాలలో ఏర్పాటు చేసుకున్న సమావేశంలో కిసాన్ పరివార సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ భూపాల్ నాయక్ మాట్లాడుతూ డిజిటల్ అకాడమీ ద్వారా ప్రతి పాఠశాల నుంచి గ్రామ,మండల,జిల్లా,నగర స్థాయి వరకు విద్యార్థులను డిజిటల్ అవగాహన కల్పిస్తామన్నారు. మహబూబాబాద్ జిల్లా,డోర్నకల్ మున్సిపల్ కేంద్రంలోని డౌన్ టౌన్ లో ఉన్న బ్రిలియంట్ స్కూల్ పాఠశాల ఆవరణంలో ఇన్స్టిట్యూడ్ ఎండి భూపాల్ నాయక్ సోమవారం ఏర్పాటు చేసుకున్న సమావేశంలో విద్యార్థులు విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులతో మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు భవిష్యత్ పై అవగాహన కల్పించి ఉన్నత చదువులు చదివేలా లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, మంచి విద్య, పోషకాహారం, పోషకాహారలోపాల గురించి పలు సూచనలు చేశారు. అదేవిధంగా పట్టణంలోని వివిధ పాఠశాలల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గాను కిసాన్ పరివార సంస్థ స్కాలర్షిప్ ప్రధానం చేస్తున్నట్లు కిసాన్ పరివార ఆర్గనైజర్ జిల్లా వ్యాప్తంగా మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తామని ఎండి భూపాల్ నాయక్ ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సి.ఎస్.ఓ. అచ్యుతరావు,బ్రిలియంట్ స్కూల్ కరస్పాండెంట్ అప్పారావు, ప్రిన్సిపాల్ అప్సర్ బేగం, స్వామీజీ రాజు,ఇస్తా సొసైటీమేనేజర్ తనుశ్రీ, కిసాన్ పరివార సంస్థ మేనేజర్లు కిరణ్ ,రాజ్ కుమార్, అగ్రికల్చర్ ట్రైనిస్ లు విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు, యజమానులు తదితరులు పాల్గొన్నారు